యేసుక్రీస్తు అందరికి ప్రభువు ★ RNI APTEL /2006/17980 Postal Regd.No. vsp-142/2012-2014

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


CHRISTAVANAADU
TELUGU FORTNIGHTLY, REGD. NEWS PAPER

POST BO-X NO. : 2, OLD DAIRY FARM POST. ADRASHA NAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9346960601, 9490266640.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 8 సంచిక : 4 ఎడిటర్ : వై.కనకరాజు 2013 అక్టోబర్ 1-15 పేజీలు : 8 ₹ 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును
★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు


విశ్వాసమే శ్వాస
- సత్యసాయి బాబా






మన బట్టలు ఉతికి శుభ్రపరిచే చాకలి ఉళ్లో ఉన్నాడు గాని మన బ్రతుకులను ఉతికే చాకలి లేదు. యేసుక్రీస్తు పరమ చాకలి.
- అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్
ఓఫీర్ మినిస్ట్రీస్, హైదరాబాద్

అందంగా లేదని అమ్మని, కోపంగా ఉన్నాడని నాన్నని ఎవరైనా వదిలేసుకుంటారా.
- రవితేజ, నిప్పు సినిమాలో






ప్రియమైన దేవుని వారలారా!

**రక్షకుడు** అనుమాట యేసు అను పదానికి ప్రతిరూపమని పరిశుద్ధ గ్రంథమైన బైబిల్ తెలియజేస్తుంది. ప్రభువైన యేసుక్రీస్తును రక్షకుడని క్రైస్తవులు విశ్వసిస్తారనుటలో ఎటువంటి సందేహ ములేదు. రక్షకుడు అనిపించుకొనుటకు లోకంలో ఎవరికైనా ఎన్నో అర్హతలు ఉంటేనేగాని మనం నమ్మం. కాబట్టి మనం ఎవర్నైనా రక్షకునిగా అంగీకరించాలంటే ఆయా అర్హతలున్నవా లేవా అని పరిశీలించి చూస్తాం. ఉంటే నమ్ముతాం.. లేకపోతే తృణీకరించుటకు సందేహించం! ప్రభువైన యేసుక్రీస్తుని గూర్చి ఆయన రక్షకుడని బైబిలు ప్రకటించుటను గూర్చి కొంతైనా పరిశీలించి వివరించుటయే ఈ శీర్షిక ముఖ్యోద్దేశము. మీరును మీ మీ అభిప్రాయాలను తెలపాలని ఆశిస్తున్నాం.

యేసు అను మాటకు అర్థం రక్షకు డని బైబిలునందు చూస్తాం. దాని వివరణ కూడా అక్కడే గలదు. అదేదనగా...

★ **తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షించును గనుక ఆయనకు యేసు (రక్షకుడని) అను పేరు పెట్టుదువనెను.**

పరిశుద్ధాత్మ వలన గర్భవతియైన కన్యమరియకు ఆ పేరును గూర్చి దేవదూతచే చెప్పబడినట్లును, అందువలన ఆమె తనకు జన్మించిన శిశువుకు యేసు అను పేరు పెట్టినట్లును మనం బైబిలునందు చూస్తాం. యేసు అనగా రక్షకుడని, తనవారిని వారి పాపాలనుండి రక్షించేవాడని తెలుసుకున్నాం. యేసు పాపాలనుండి మాత్రమే రక్షించువారా! లేక అన్ని విధాలా మానవులను రక్షింప సమర్థుడా అని లేఖనాలను (బైబిలును) పరిశోధిస్తే ఆయన అన్నివిధాలా రక్షింప సమర్థుడేయని సులువుగానే గ్రహించవచ్చు సుమా!

★ **దేవోక్తులు యూదుల పరము చేయబడెనని...**

బైబిలునందు కనబడ్తుంది. సువార్తలో ఒక చోట యేసుక్రీస్తు ఒక పాపిని క్షమిస్తే ఆనాటి పండితులు, శాస్త్రులు ఆయనను ఖండిస్తూ... పాపాలను తీసివేయు అధికారం దేవునికి మాత్రమే ఉందని ఆయనతోచెప్తూ నీవలా అనుటవల్ల నిన్ను నీవే దేవునితో సమానునిగా చేసుకొని దేవదూషణ చేయుచున్నావని ఆయనను తప్పుపట్టుటకు యత్నం చేసినట్లును లేఖనాలు కనబరుస్తున్నాయి. వారి మాటల్లోను ఒక సత్యం మనల్ని కూడా ఒప్పింపజేస్తుంది. అదేదనగా పాపాల్ని క్షమించుటకు అధికారం ఒక దేవునికి మాత్రమే ఉందన్నది. తనను విభేదించిన శాస్త్రులను ప్రభువేమన్నారో చూద్దాం...

2లో

NORTH EAST WEST SOUTH

## ఇక దేశవ్యాప్తంగా పెంటావాలెంట్ టీకా

పిల్లలను ఐదు రకాల వ్యాధుల నుంచి కాపాడే 'పెంటావాలెంట్' టీకాను దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టడానికి టీకా కార్యక్రమ జాతీయ సాంకేతిక సలహా బృందం (ఎన్‌టిఎజిఐ) అనుమతి ఇచ్చింది. కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి అధ్యక్షతన సమావేశమైన ఎన్‌టీఏజీఐ దీనికి ఆమోదముద్ర వేసింది. 'ఈ టీకాను అన్ని రాష్ట్రాల్లో ప్రవేశపెట్టటానికి ఎలాంటి సాంకేతిక అవరోధమూ లేదు. కానీ అంతకన్నా ముందు ఆర్థిక, అమలు వంటి అంశాలను పరిష్కరించాల్సి ఉంది' అని ఆరోగ్యశాఖ అధికారి ఒకరు తెలిపారు. పెంటావాలెంట్ టీకా కంఠసర్పి, కోరింతదగ్గు, ధనుర్వాతం, హెపటైటిస్ బి, హీమోఫిలస్ ఇన్‌ఫ్లు యెంజా టైప్ బి జబ్బుల బారినపడకుండా కాపాడుతుంది. దీంతో తొమ్మిది సార్లు పిల్లలకు టీకాలు వేయించాల్సిన అవసరం కూడా మూడుకు తగ్గిపోతుంది. ఈ టీకాను సార్వత్రిక టీకా కార్యక్రమంలో చేర్చాలంటూ ఎన్‌టీఏజీఐ 2008లో సిఫారసు చేసింది. దీన్ని 2011లో కేరళ, తమిళనాడు, కర్ణాటక, పుదుచ్చేరి, గోవా, గుజరాత్, హర్యానా, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాల్లో దశలవారీగా ప్రవేశపెట్టారు. అయితే ఈ టీకా మూలంగా కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో కొందరు శిశువులు చనిపోయారనే వార్తలు రావటంతో నేషనల్ అడ్వర్స్ ఈవెంట్స్ ఫాలోయింగ్ ఇమ్యూనైజేషన్ కమిటీ (ఏఈఎఫ్ఐ) విచారణ జరిపింది. ఆ శిశువుల మరణాలకు టీకాతో సంబంధం లేదంటూ ఇటీవలే నివేదిక సమర్పించింది. ఏఈఎఫ్ఐ నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే కమిటీ ప్రతిపాదనకు ఎన్‌టీఏజీఐ అంగీకరించిందని అధికార వర్గాలు తెలిపాయి.

## దేశీయంగానే మెదడువాపు టీకా

కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి గులాంనబీ ఆజాద్ మెదడువాపు టీకా(జెన్‌వాక్)ను ఆవిష్కరించారు. ఇప్పటి వరకు ఈ టీకాను చైనా నుంచి దిగుమతి చేసుకుంటున్నామని.. దేశీయంగా దీన్ని ఆవిష్కరించడం ఓ చరిత్రాత్మక సందర్భమని ఆజాద్ పేర్కొన్నారు. 'ఏటా ఈ టీకా.. వ్యాధి ప్రభావిత 171 జిల్లాల్లో 40 లక్షల మందికి అవసరం. పూర్తిస్థాయి పంపిణీకి మొత్తం కోటి మోతాదులు కావాలి' అని ఆజాద్ పేర్కొన్నారు. ఈ టీకాను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ, ఐసీఎంఆర్, భారత్ బయోటెక్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా అభివృద్ధి చేశారు.

## ఆ గ్రహాలు... వజ్రాల కొండలు!

వినువీధిలో వజ్రాల కొండలుంటే? ఊహలెందుకు? నిజంగానే ఉన్నాయంటున్నారు శాస్త్రవేత్తలు! గురు, శని గ్రహాల గర్భంలో ద్రవరూప హైడ్రోజన్ / హీలియంలో కొట్టుకుపోతూ, గుట్టలుగా పేరుకుపోయి ఉండవచ్చని భావిస్తున్నారు... కాలిఫోర్నియాకు చెందిన మోనా డెలిట్స్కై, యూనివర్సిటీ ఆఫ్ విస్కాన్సిన్‌కు చెందిన కెవిన్ బైనెస్. వీరిద్దరూ గ్రహ అధ్యయన శాస్త్రవేత్తలు. యురేనస్, నెప్ట్యూన్‌లలో వజ్రాలు ఘనస్థితిలో ఉంటే, గురు, శనిగ్రహాల్లో ద్రవస్థితిలో ఉండవచ్చని అంచనా వేస్తున్నారు.

## త్వరలో ఆన్‌లైన్‌లో ధ్రువీకరణ

విదేశాలకు విద్య, ఉద్యోగాలకు కోసం వెళ్లే వారి సర్టిఫికెట్ల ప్రభుత్వ ధ్రువీకరణ (అటెస్టేషన్)కు ఆన్‌లైన్ విధానం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రవాస తెలుగు విభాగం మంత్రి శ్రీధర్‌బాబు చేతుల మీదుగా త్వరలోనే దీనిని ప్రారంభించనుంది. ప్రస్తుతం ధ్రువీకరణ కోసం అభ్యర్థులు సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటున్నారు. ఇకపై క్యూలో గంటల కొద్ది నిలబడాల్సిన పనిలేకుండా.. పాస్‌పోర్టు సేవల మాదిరిగా ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తర్వాత నిర్ణీత తేదీ రోజు సంబంధిత సర్టిఫికెట్లతో సచివాలయానికి వస్తే వాటిని ధ్రువీకరిస్తారు. దీనికి సంబంధించిన ప్రక్రియను జీఏడీ ప్రత్యేక కార్యదర్శి ఎన్వీ రమణారెడ్డి పూర్తి చేసారు. అతి త్వరలోనే ఇది అమల్లోకి రానుంది.

## వ్యర్థజలాల నుంచి ఇంధనం

వ్యర్థ జలాలు, సూర్యరశ్మిని ఉపయోగించి హైడ్రోజన్ వాయు ఇంధనం తయారుచేసే పరికరాన్ని శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి చెందిన రసాయనశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ యాట్ లీ ఆధ్వర్యంలోనే అధ్యయనబృందం ఈ పరికరాన్ని కనుగొంది. సూర్యరశ్మిలోని ఫోటోఎలక్ట్రోకెమికల్ సెల్ (పీఈసీ) అనే కణం, సూక్ష్మజీవ ఇంధన కణా(ఎంఎఫ్‌పి)లను సమ్మిళితం చేసి ఈ పరికరం ఇంధనం వాయువును వెలువరిస్తుంది. ఎంఎఫ్‌సీలోని జీవపదార్థాన్ని బ్యాక్టీరియా తగ్గించి విద్యుత్తును ఉత్పత్తి చేస్తుంది. ఈ జీవ సంబంధీత విద్యుత్తును పీఈసీలో ప్రసరింపజేసి విద్యుద్విశ్లేషణ ప్రక్రియ ద్వారా హైడ్రోజన్, ఆక్సిజన్ ఉత్పత్తి చేస్తారు.


యేసును నమ్మండి - లోకాచారాలను కాదు 2లో

దెయ్యాలున్నాయా? చూచారా! 4లో

జయించండి! సవాళ్లు చేస్తున్న సాక్ష్యం లేనోళ్లు?! 5లో

అధికారముల పిచ్చిలో క్రైస్తవులు! 6లో

దేవుడు ఇచ్చేది X సాతాను ఇచ్చేది 8లో




లైఫ్ ఛేంజింగ్
రివైవల్ సెంటర్
ప్రతి ఆదివారం
దేవుని ఆరాధించుటకు కుటుంబసమేతంగా రండి
ఆరాధన సమయములు
మొదటి ఆరాధన ఉ॥ 6:00 గం॥లకు
రెండవ ఆరాధన ఉ॥ 9:00 గం॥లకు
మూడవ ఆరాధన సా॥ 5:30 ని॥లకు
(ఉపవాస ప్రార్థన)
ప్రతి శనివారం ఉ॥ 10 గం॥లకు




సుబ్బలక్ష్మీ కళ్యాణమండపము,
పాత పోస్టాఫీస్ దగ్గర, శ్రీ కన్య థియేటర్ ఎదురుగా,
విశాఖపట్నం - 16
వివరములకు 9393117978 9393117979
28, 28A, 6A, 400






**★ అయినను పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి** (యేసు అలా పిలవబడ్డారు) **అధికారం కలదని మీరు తెలుసుకొనవలెను.**

లేఖనాలను కలిగియున్న శాస్త్రులును పరిసయ్యులును వాటినే సరిగా పరిశోధించక పోవుటవలననే వారు అందున్న క్రీస్తును ఎరుగని వారుగా వున్నారని ఆనాడే యేసుక్రీస్తు వారితో పలికినట్లు బైబిల్‌లో వ్రాయబడినది. వారు ఆయనను ఆచార ప్రకారం రాళ్ళతో కొట్టుదమని చెప్పినప్పుడు ఆయన వారిని ఇలా ప్రశ్నించారు...

**★ నేను దేవుని కుమారుడనని చెప్పినందుకు, తండ్రి (దేవుడు) ప్రతిష్టచేసి యీ లోకములోకి పంపినవానితో – నీవు దేవదూషణ చేయుచున్నావని చెప్పుదురా?...**

ప్రియులారా! అంత ఖచ్చితంగా ఆయన ఆనాడే తనను విభేదించు వారిని ప్రశ్నించినట్లు అనేక వచనాలు బైబిల్‌లో చూస్తాము. ఆనాటి నుండి నేటి వరకు చరిత్రలో సంచలనాలకు మారు పేరే మన ప్రభువైన యేసుక్రీస్తని తెలియనిదెవ్వరికి? ఆలోచించాలి! యేసు క్రీస్తుని 'రక్షకుడు' అని వర్ణించుటకు గల కారణలెన్నో ఉన్నను కొన్నిటిని టూకిగా తెలుసుకుందాం! మనం ఎవర్నైనా రక్షకుడు అని నమ్మాలంటే కనీసం ఈ క్రింది అర్హతలు ఉండాలో లేదో మీరూ ఆలోచించండి!

(1) బలవంతుడై వుండాలి (2) నిత్యము జీవించువాడై వుండాలి (3) తండ్రి, తల్లి ఇరువురి లక్షణాలు సంపూర్ణంగా కలిగి వుండాలి (4) ఆరోగ్య ప్రధాతై వుండాలి (5) మన మనసెరిగినవాడై వుండాలి (6) అందరిని సమదృష్టితో చూచేవాడైవుండాలి (7) అంతటా అన్నిటా వుండువాడై ఆశ్చర్యకారకుడవాలి (8) ఆలోచనలకే కర్త ఆయనై వుండాలి (9) సమాధానమివ్వగలవాడై వుండాలి.

మన ప్రభువైన యేసుక్రీస్తు తన బ్రతుకుకాలంలోను సువార్త ప్రకటించు దినాల్లోను పై లక్షణాలన్నియు సంపూర్ణంగా అగుపర్చినట్లు బైబిల్లో స్పష్టంగా చదువగలం. పైన చెప్పబడిన ప్రతీ విషయంలోను మన ప్రభువైన యేసుక్రీస్తు సంపూర్ణత అగుపరచినట్లు బైబిల్లో ప్రస్ఫుటంగా చూస్తాం. లోకంలో ఎందరున్ననూ అందు ప్రభువైన యేసుక్రీస్తుకున్న స్థానం ప్రత్యేకమైనదని మనకు తెలుసు. దైవత్వం యొక్క సర్వపరిపూర్ణతను మానవత్వంలో చూపిన మహామనీషి ఆయన. ఆయనపై ఎవరెన్ని విమర్శలు చేసినను అవన్నియును దూది పింజల్లా ఎగిరిపోవుట మనం చూస్తూనే ఉన్నాం, ఇకముందూ చూస్తూనే ఉంటాం. ఆయన పై వచ్చినన్ని విమర్శలు వేరెవ్వరిపైనా రాలేదని మనకు తెలుసు. ఆయన అత్యున్నతంగా జీవించుటవలననే గదా అవన్నియు నిలువలేక పోయాయి. అందువల్ల నాటి నుండి నేటివరకు ప్రపంచవ్యాప్తంగా అనేక మంది యేసుక్రీస్తుని స్వరక్షకునిగా నమ్ముకున్నారు. ఈ యుగాంతం వరకు నమ్ముతూనే ఉంటారు. తాము నమ్మిన ఆయనను అనేకులకు ప్రకటిస్తూనే ఉంటారు. అది క్రీస్తు శిష్యులుగా వారి ధర్మం. అది వారికి ఆయనచే అప్పగించబడిన పని. ఆ పనిని సక్రమంగా చేయువారిని దేవుని జతపనివారని బైబిలంటుంది. అట్టి దేవుని జతపనివారలుగా ఉన్న అనేక మందిలో మేము ఒకరమైనందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. ఆ పనిలో పాఠకులైన మిమ్మల్ని కూడా సహదాసులుగానే మేము భావిస్తున్నాం. దేవుని జ్ఞానాన్ని సంపూర్ణంగా ఎరుగుతున్న కొలది లోకానికి మన ప్రభువైన యేసుక్రీస్తు రక్షకుడని సులువుగా బోధించగలం. దేవుని సేవ చేయునప్పుడు ఎన్నో విమర్శలు, తర్కవితర్కాలు ఎదురవవచ్చు. వాటికి వెరవక దేవునికి మహిమ తెచ్చే విధంగా మన బ్రతుకుతో బదులిస్తూ జీవించాల్సిన అవసరత క్రైస్తవులందరికి ఉంది. కాబట్టి సేవకులన్న ప్రతి వారు స్వపరీక్ష చేసుకుంటూనే దేవుని సేవలో ముందుకు సాగాలి. ఒకవేళ ఏవైనా లోటుపాట్లుంటే దేవుని ఎదుట క్షమించమంటూ ప్రార్థించి సరిచేసుకోవాలి. అందుకు తగిన జ్ఞానాన్ని, ఆలోచనలను దేవుడు తన్ను అడుగువారందరికి దయచేస్తునే ఉంటారన్న బైబిలు మాటను బట్టి 'దేవునికి స్తోత్రము'. – ఆమెన్

## టిప్స్

**✻ బాదంపప్పుని వేడినీటిలో ఓ పదినిమిషాలు నానబెడితే పొట్టు సులభంగా తీసేయొచ్చు.**

**✻ వెండిపాత్రలను చిటికెడు గోధుమపిండి, ముగ్గుకలిపి రుద్దితే తెల్లగా మెరుస్తాయి.**

**✻ దుస్తులపై టీ పడిన చోట పంచదార చల్లి రెండునిమిషాలయ్యాక చల్లని నీటితో కడగండి. మరకలు పడవు.**

**✻ తుప్పుపట్టిన మేకులు, గొళ్ళాలపై కొద్దిగా కిరోసిన్ చల్లితే కొద్దిసేపటికి తుప్పు వదలిపోతుంది.**

**✻ మొహం జిడ్డుతత్వం పోవాలంటే గులాబీలు వేసి వుంచిన నీటితో కడుక్కోవాలి.**

**✻ పంచదార డబ్బాలో కొన్ని లవంగాలు వేసి పెడితే చీమలు చేరవు.**

బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?! **'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'**



# యేసును నమ్మండి – లోకాచారాలను కాదు


-వైకెయార్

## ★ గర్విష్టులనైనను త్రోవ విడిచి అబద్ధములతట్టు తిరుగువారినైనను లక్ష్యపెట్టక యెహోవాను నమ్ముకొనువాడు ధన్యుడు.

**లో**కంలో మనం అనేకమంది గర్విష్టులను చూస్తుంటాం. అలాగే నిజదేవున్నెరిగిన తర్వాత కూడా కొందరు గర్విష్టులుగా మనకు అక్కడక్కడ కన్పడొచ్చు. దానిక్కారణం వారు దేవుని ప్రేమను ఎరుగకపోవుటయేనని గ్రహించుకోవాలి. ఎందుకంటే వారు దేన్ని బట్టి గర్విస్తుంటారో దాన్ని వారికి దేవుడే తన కృపచొప్పున ఇచ్చారన్నది మరచినవారు. ఆయా ఆధిక్యతలనుబట్టి గర్విస్తారేగాని వాటిని తమకు దేవుడెందుకు ఇచ్చారో గమనించుకోరు. నాశనానికి ముందు గర్వం నడుస్తుందన్న దేవుని వాక్యం అట్టి వారి యెడల తప్పక నెరవేర్తుంది. తద్వారా తర్వాతి దినాల్లో వారు అన్ని విధాలా లోకంలో నశించుట చూడగలం. లేఖనాలు బయల్పరచు సంగతులను బట్టి తమ జీవితాలను మలచుకొనువారందరు ధన్యులే!

పై వాక్యంలో చెప్పబడిన విధంగా గర్విష్టులు క్రైస్తవుల్లోవున్నా, ఇతరుల్లోనున్నా మనం వారిని లక్ష్యపెట్టక దేవునిలో మనం జీవించగలగాలి. వారి యొద్ద ఎదోఒకటి పొందొచ్చని భావిస్తూ వారి కనుసన్నలలో బ్రతుకుతూ వారినే లక్ష్యపెట్టువారు తమ జీవితాల్లో అన్నీ పోగొట్టుకొనుట ఖాయం. మనకేమి ఉన్నా, లేకున్నా దేవుడున్నాడని తెల్సుకున్నవారే ధన్యులు. అట్టివారు మాత్రమే గర్విష్టులను లెక్కచేయరు. అలాగే క్రైస్తవుల్లో అనేకులు మార్గము విడిచి 'అబద్ధములను' ఆశ్రయిస్తుంటారు. అట్టివారిని లక్ష్యపెట్టక్కర్లే! అబద్ధములు అనగా... లోకాచారములు, వాటి మహిమలు, దైవ వ్యతిరేక కార్యములు మొదలగునవి. వాటిని చేస్తూ వాటి వలన ఆశీర్వదింపబడతామని గుడ్డిగా నమ్మేవారు ఈ మధ్య క్రైస్తవుల్లో ఎక్కువగుట కడుశోచనీయం.

**క్రైస్తవుల్లో అనేకులు వాస్తులు, రత్నఉంగరాలు, పొడులతో కూడిన ఉంగరాలు, జాతకాలు, సమయాలు పాటిస్తున్నారు. తమ వాహనాలకు, ఇతరములైన వాటికి లక్కీనెంబర్లంటూ వేసుకొనుట కూడా చూస్తుంటాం.** ఇవన్నీ దేవునిలో భ్రష్టత్వానికి చిహ్నాలు. అట్టి వాటిని అనుసరించేవారు క్రీస్తుని అనుసరించామని ఇతరులకు ఏలాగు చెప్పగలరన్నదే మిలియన్ డాలర్ ప్రశ్న. అట్టి వారు దేవునిలో భ్రష్టులే. ఇది ఎందరో భక్తిపరులైన క్రైస్తవుల హృదయవేదన! వాక్యానుసారం దేవున్నెరిగిన వారు లోకాశలలో పడరు. లోకం వారి పాదాలచెంతకు వస్తుంది. ఎందుకంటే వారు తామెరిగిన దేవుని గూర్చి ఎరుగని ఇతరులకు ప్రకటిస్తుంటారు కాబట్టి.అట్టి వారిని గురించి సువార్త చేయుపాదములెంతో సుందరములైనవని దేవుడే తన గ్రంథంలో వ్రాయించారు. సువార్త చేస్తూ జీవించువారు గర్విష్టులను, త్రోవ విడిచి అబద్ధముల తట్టు తిరుగువారిని ఖాతరు చెయ్యరు. వారెంతసేపూ లక్ష్యపెట్టేది.... దేవుడప్పగించిన పని (సువార్త) అన్న 'గురి'నే! ఆ గురివైపుకే తమ బ్రతుకుకాలమంతా పరుగెడుతుంటారు. నడువరుసుమా! నడిచేవారు గురినెప్పుడు చేరుతారో చెప్పలేం. గురి యొద్దకు పరుగెట్టినవారే దేవునికిష్టులు, వారే వాక్యాన్ని తమ బ్రతుకుల్లో అన్వర్తించుకున్నవారు. అందుకే వారు గర్విష్టులను, త్రోవ విడిచి అబద్ధముల తట్టు తిరుగువారినైనను లక్ష్యపెట్టరు. అందుకు కారణం తాము వాక్యానుసార జీవితాన్ని కలిగియుండుటయే. ప్రియులారా మీరెలా ఉన్నారు? ఓ సారి పరీక్షించుకోండి!!



వాస్తులు పాటించుట, నవరత్న ఉంగరాలు ధరించుట, జ్యోతిష్యాలు, ముహూర్తాలు, పనికిమాలిన దర్శనాలు, వస్తువులకు, వాహనాలకు 7, 9 మొదలగు అంకెలను వాడుతూ వాటిని అదృష్టం తెచ్చేవాటిగా భ్రమించరాదు. వాటిని పాటించే క్రైస్తవులు క్రీస్తును ఇతరులకు ప్రకటించుట అసాధ్యం. ఎందుకనగా ఇతరులలో అనేకులు ఆయా నమ్మకాలు కలిగివున్నవారిగా ఉండుట మనం చూస్తున్నాం. ఆచారాలు పాటించే క్రైస్తవులు క్రీస్తును గూర్చి వారికి చెబితే వారెలా నమ్ముతారు? మీరు ఆయా ఆచారాలు పాటించుట వల్లే ఈ లోకంలో ధనవంతులుగా చలామణి అవుతున్నారే గాని క్రీస్తు వలన కాదు అని వారు వాదిస్తే ఏం చెబుతారు? కాబట్టి ఇకపైనైనా క్రీస్తును ప్రకటించువారుగా మాత్రమే ఉండాలని ఆశిస్తున్నాం. లేఖనాలకు భిన్నంగా ప్రవర్తిస్తూ దైవోగ్రత తెచ్చుకోకూడదని ఆయా ఆచారాలను పాటిస్తూ క్రైస్తవులు అనిపించుకుంటున్న వారికి తెలియజేస్తున్నా!

మనలో కూడా అట్టి ఆచారాలను పాటించువారు ఉంటారా అన్న అనుమానం పాఠకులలో కొందరికి ఉండొచ్చు. అట్టి వారు ఉన్నారని తెలియజేయుటకు ఆచారాలు పాటించువారి ఫోటోలతో సహా ప్రచురిస్తూ వివరిస్తాం. రాబోవు క్రైస్తవనాడు పేపర్లను మిస్‌కాకండి!

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 8 సంచిక : 5 2013 అక్టోబర్ 16-31

# ఇంతేనా..?!



లోకంలో కోట్లాదిమంది పుట్టారు... గిట్టారు. అలా పుడుతూనే ఉంటారు. గిడుతూనే ఉంటారు. లోకాంతం వరకు ఇది జరుగుతూనే ఉంటుందన్నది అందరూ ఎరిగిందే. ఓ ప్రాంతం నుంచి రాష్ట్రం, రాష్ట్రంనుంచి దేశం, దేశం నుంచి ప్రపంచవ్యాప్తంగా పుట్టి గిట్టిన వారిలో ఠక్కున గుర్తొచ్చే పేర్లు కొన్ని మాత్రమే! గుర్తు చేసుకుంటూపోతే మరికొందరి పేర్లు జ్ఞాపకానికి వస్తాయి. వాటిలో లోకానికి మంచి చేసిన వారినే గౌరవిస్తాం. చెడుచేసిన వారిని గౌరవించం కానీ బుద్ధి కలిగి మసలుకొనేందుకు వారిని గుర్తుచేస్తుంటాం. వారిలా జీవించరాదన్న చర్చలూ జరుపుతుంటాం. ఆయా కాలాల్లో పుట్టిగిట్టిన అనేకులను గురించి అనేక విధాలుగా జ్ఞప్తికి తెస్తూ ... చర్చిస్తూ... వారిని ఎందరికో మాదిరిగా చూపుతూ జీవించి 'పోతున్న' వారే ఎక్కువన్నది కాదనలేని నిజం! ఇంతేనా...?! జీవితానికి అర్థం? అదే ఈ జీవితానికి పరమార్థమా? ఆలోచించాలి. లోకంలో జీవించి ఉన్నప్పుడే మనమేదైనా చేయగలం. చేసేసమయంలో వృధా చర్చలతో కాలయాపన చేస్తే ఎవరికేం లాభం? ఎవరిని గూర్చో చర్చించుకుంటూనే 'పోతే' ఏం లాభం? లోకంలో పుట్టిన ప్రతీవారూ తమ భవిష్యత్తులో ఓ చర్చకు లేక ఓ మాదిరికర జీవితానికి ప్రతీకగా నిలవాలన్నది గుర్తించాలి. ఆచరణలో ఇది పెద్ద విషయమేం కాదు. కష్టం అంతకంటే కాదు. అందుకు చేయాలనుకున్న పనిని వాయిదా వేయక... వివేచిస్తూ ఓ అడుగు ముందుకేస్తూ చేయడమే. మిగతా అడుగులకు మార్గాలవే తెరుచుకుంటాయి. ఇది ప్రసిద్ధి చెందిన వారి జీవితాల్లో జరిగిందే సుమా! ప్రయత్నిస్తే అందరిలోనూ జరగక తప్పదు. రాబోవు తరానికి మన జీవితాలే మార్గాలు చూపాలి. ఆ మార్గం సుళువైనదై... మేలైనదై ఉండాలన్నది గమనార్హం.

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**గమనిక :** పాఠకులకు! మీ సలహాలు, ఆర్టికల్స్, ఉత్తరాలు, చెక్కులు మరియు డిడిలు పంపాల్సిన చిరునామా : పోస్ట్ బాక్స్ నెం. : 2, ఓల్డ్ డైరీ ఫారమ్ పోస్టు, ఆదర్శ్‌నగర్, విశాఖపట్నం- 40.

సం॥ చందా ₹ **200**. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు . అలాగే మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

**CHRISTAVANAADU ON LINE A/C**
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, 1396 - Adarsha Nagar Branch, Visakha-530 040. IFSC Code : ANDB0001396

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

★ 'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి. మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి. మీ పరిచర్యా వివరాలు తెలిపి ప్రచురింపజేసుకోండి.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
ఎడిటర్ పెద్ద కుమారుడు

**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజెప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.**

మనిషిని దేవుడే నిర్మించాడని ఆధ్యాత్మికులు నమ్ముతుంటారు. క్రైస్తవుల్లో అందరూ దీనిని అంగీకరిస్తారు. దేవుడు తన స్వరూపమందు తన పోలిక చొప్పున నిర్మించాడని క్రైస్తవులు బోధిస్తారు. దేవుని స్వరూపం మనకు తెలియదు. చూడలేదు కూడా. ఒకవేళ ఎవరైనా దేవునిని చూచానంటే అది ముమ్మాటికి అబద్ధం. అది బ్రతకనేర్చిన తనం.

కొందరు నాస్థికులు 'దేవునికి స్వరూపం లేదని అంటారు గదా మరి దేవుడు మనిషి అవయవాలను ఎలా నిర్మించాడు?' మనిషి నిర్మించబడక మునుపు దేవుని యొద్ద మనిషి స్వరూపం పోలినవారు ఎవరైనా ఉన్నారా? లేక దేవుడే మనిషి రూపంలో ఉన్నాడా? ఇలా అనేక ప్రశ్నలతో ఆస్థికులను కలవరపరుస్తుంటారు. కొందరు వీటికి సమాధానం చెప్పుటకు పూనుకున్నా ఎక్కడోదగ్గర బోల్తాపడతారు. మరి పైన పేర్కొన్న ప్రశ్నలకు సమాధానం ఇచ్చేది ఎవరు? వీటికి సమాధానం చెప్పేది నిజదేవుని తెలుసుకొన్న క్రైస్తవులేనన్నది నా నమ్మకం. ఎందుకంటే అన్ని ప్రశ్నలకు జవాబు చెప్పే దేవుని దివ్యజ్ఞానం క్రైస్తవుల దగ్గరే ఉన్నదనుట నిర్వివాదాంశం. ఆ దేవుని దివ్యజ్ఞానమే ఓ గ్రంథముగా బైబిల్ రూపాన మన చెంత ఉన్నది. అందున్న దేవుని జ్ఞానం మన హృదయాల్లో నిండాలి. అప్పుడే ఎటువంటి ప్రశ్నలకైనా సుళువుగా సమాధానం చెప్పగలం.

మనిషి శిశువుగా జన్మించినప్పుడు పలు రూపాలలో పుడుతున్నారన్నది మనకు తెలిసిన విషయమే. ఆ శిశువు పుట్టుకకు 9 నెలల ముందు ఒక కణంగా ఉంటుందని శాస్త్రవేత్తలు తెలుపుతున్నారు. ఒక చిన్న సూక్ష్మ కణం 9 నెలల తర్వాత ఒక శిశువుగా అభివృద్ధి చెందుట చూస్తున్నాం. అది సంభ్రమాశ్చర్యం. ఆ 9 నెలల కాలవ్యవధిలో తల్లి గర్భంలో ఏం జరిగివుంటుంది?! ఆలోచించడానికి మన మేధాశక్తి చాలదు గాని తన కిష్టుడైన వానిచే దేవుడే తన గ్రంథమందు తెలియజేస్తున్నారు..

★ **తల్లిగర్భమునుండి నన్ను ఉద్భవింపజేసినవాడవు నీవే.**

చూచారుగా! పై దేవుని మాటను బట్టి తల్లిగర్భములో శిశువును ఉద్భవింపచేసేది ఆయనేనని తెలుసుకుంటున్నాం. అంటే తల్లి గర్భంలో ఎవరూ ఏ ప్రయోగమూ చేయకుండానే శిశువు దేవుని వలన తయారౌతున్నాడు. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే మనిషి ఎన్ని ప్రయోగాలు చేసినా తల్లి గర్భంలో శిశువు కణంగా ఉద్భవించిన రోజు, నిమిషం, సెకను వంటి సమయాసమయాలు ఎరుగలేకున్నాం. మనిషి తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నాడే గాని పూర్తి వివరాలు తెలుసుకోలేకపోతున్నాడు. దానిక్కారణం.. తల్లిగర్భం బాహ్యప్రపంచం కాదు కాబట్టి! కంటికి కన్పడే ప్రపంచంలోనే ఎన్నో విషయాలను తెలుసుకోలేక పోతున్నాడు. అటువంటిది తల్లి గర్భంలో జరిగే మర్మగర్భ విషయాలను ఎలా తెలుసుకోగలడు? ఆలోచించాలి! అయినా తెలుసుకొనుటకు బహు తాపత్రయపడుతున్నాడు. తల్లిగర్భంలో శిశువు నిర్మాణమయ్యే సమయాసమయాలు చూచాయగా చెపుతున్నాడే గాని కచ్చితంగా చెప్పుటలేదు. ఇంకెప్పటికి తెలుసుకుంటారోనన్నది ఆ దేవునికే ఎరుక!

పై వివరణ చదివారుగా.. అర్థమైందనుకుంటున్నాను. ఇక చివరి ఘట్టంలోకి వచ్చేసాం.

మనిషి అవయవాలు దేవుడు ఎలా నిర్మించారు?

మనిషి దేవుని కుమారుడని బైబిలు గ్రంథంలో వ్రాయబడింది. అంటే దేవునికి భూమ్మీద పుట్టిన ప్రతి ఒక్కరు కుమారులేనన్నది ఎరుగుటయే అందరికీ ఆశీర్వాదం. సామాన్యులైన వారే తమ బిడ్డలను ఎంతో చక్కగా అలంకరించుకొనుట చూడగలుగుతున్నాం. అటువంటప్పుడు దేవుడు మనల్ని మరింత చక్కగా నిర్మించరా? అట్లనరాదు. దేవుడు కూడా మనల్ని అందంగా రూపించుటకు మనలో ప్రతి అవయవం మనకు ఉపయోగపడే రీతిన వాటి వాటి స్థానాలలో ఉంచారన్నది గుర్తించాలి. కొందరిలో కొద్దిపాటి లోటులుండొచ్చు. అట్టివారికి ఏ లోపాలులేనివారు సహాయకులౌతారన్నదే దేవుని ముఖ్యోద్దేశమేమో! ఆ విధంగానైనా ఒకరిపై ఒకరు ప్రేమను కనపర్చుకోగలరన్నది దేవుని నమ్మకమేమో!! ఇక మన శరీరంలో ఏ అవయవం పోగొట్టుకొన్నా దానిని తిరిగి తీసుకురాలేము. ఆ అవయవం చేసిన పనులు ఇంకో అవయవం చేయలేదు కూడా. ఇది ముమ్మాటికి నిజం. దేవుడు రెండు చేతులు, కాళ్లకు బదులు ఒక్కొక్కటి ఇస్తే ఎలా ఉంటుందో ఓసారి ఆలోచించండి! మనుష్యులకు ప్రస్తుతమున్న అవయవాలు అన్నీ అవసరమే. అందుకే భవిష్యత్తు ఎరిగిన దేవుడు ముందుగానే ఆయన అరచేతిలో మనల్ని చెక్కుకున్నారని, నిర్మించారని బైబిలు సాక్ష్యమిస్తుంది. అలా వ్రాయబడిన ఏకైక గ్రంథం బైబిల్.

★ **దేవుడు అవయవములలో ప్రతి దానిని తన చిత్త ప్రకారము శరీరములో నుంచెను.**

★ **ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను ఈ అవయవములన్నిటికి ఒక్కటే పని యేలాగు ఉండదో..**

చూచారుగా దేవుని ప్రణాళిక. మనకు ఉపయోగపడే విధంగా ఏర్పరచిన అవయవాలు శరీరధారులమైన మనకే అవసరం. అంతేగాని నాస్తికులు (దేవుని నమ్మని వారు) అన్నట్లు ఆత్మయైన దేవునికి కూడా ఉండాలంటారా? లేక మనిషిలాంటి వారు దేవుని దగ్గరా ఉండాలంటారా? వారే చెప్పాలి. ఐతే మాదొక ప్రశ్న! మనిషి తానంతకముందు చూడని ఎన్నో ఆవిష్కరణలను యంత్రాల రూపాన తయారుచేసాడు. ఆయా రూపాలను వాటిని చేయకమునుపు ఎక్కడచూచాడు?

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్, వై.ఎల్. రవిరాజు ఫోన్ : 9985656511

***ఎందుకు?!*** : 'క్రైస్తవనాడు'లో హైందవపండితులు, ఇతరులు, సినిమావాళ్లు చెప్పేవి మరియు రాజకీయాలను గురించి ప్రచురించుటెందుకన్నది 'మనలో' అనేకుల సందేహం! బైబిలు దేవుని గ్రంథమంటూ బోధిస్తూ ఇతరులను, సినిమావాళ్లను చులకనజేసి మాట్లాడేప్రబుద్ధులెందరో 'మనలో' ఉన్నారు. క్రైస్తవేతరుల మాటలు, చేతలే అంతలా ఆలోచింపజేస్తుంటే.. జీవంగల దేవుని మాటలు మరెంతలా ఆలోచింపజేయాలి! 'మనలో' ఎందరి మాటలు, చేతలు లోకాన్ని ఆలోచింపజేసి ప్రభావితం చేయగలుగుతున్నాయోనన్నది తెలిపేందుకే 'క్రైస్తవనాడు'లో అవి ప్రచురిస్తున్నాం. ఇక రాజకీయాలను గురించి... ఆయా కాలాల్లో జరిగిన సమకాలీన రాజకీయాలు, సంగతులను అనేకం బైబిల్లో దేవుడు వ్రాయించారు. 'నర'లోక సంగతులనే అవగాహన చేసుకోలేనివారు 'పర'లోక సంగతులను ఎలా గ్రహించగలరు? అందుకే 'నర'లోక రాజకీయాల సంగతులు 'క్రైస్తవనాడు'లో చోటుచేసుకుంటున్నాయి. తొలి నుంచీ 'క్రైస్తవనాడు'ది అదే ఒరవడి. అందుకు బైబిలే మాకు మాదిరి. అందుకే 'క్రైస్తవనాడు'కు ఇంత ఘనతిచ్చారు దేవుడు! అందుకు 'దేవునికి స్తోత్రము'.

*డి.డి లు/ఎం.ఓ లు పంపవలసిన చిరునామా:* POST BOX NO. : 2, OLD DAIRY FARM POST ADARSHA NAGAR, VISAKHAPATNAM - 530 040.

*Head Office :* Christavanaadu, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040. Andhra Pradesh, India.
9346960601, 9490266640

christavanaadu1@yahoo.co.in,christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

# జయించండి!



-వై. ఎల్. రవిరాజు

ప్రపంచములో నేటి వరకు ఎందరో లోకాన్ని జయించుటకు ప్రయత్నించారని, కొందరు ఆ విషయంలో సఫలీకృతులైనట్లును చరిత్రలో విన్నాం, చదివాం.ప్రపంచాన్ని సంపూర్ణంగా ఎవరూ జయించలేదు. ప్రయత్నించి భంగపడినవారే ఎక్కువ. వారిలో ముఖ్యంగా విన్పడే పేరు 'అలెగ్జాండార్ ది గ్రేట్ '. ఈయన లోకాన్ని జయించడానికి తన జీవితకాలాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడాడు. ఆయన జయించిన రాజ్యాలన్ని హింస ద్వారానే తప్ప శాంతియుతంగా జరగలేదన్నది చరిత్ర చెప్పిన సత్యం. రాజ్యాలపై యుద్దాలు ప్రకటించి, ఆ రాజ్యాధికారులను మట్టుపెట్టడం లేక లోపరచుకోవడం వంటి చర్యలకు పూనుకొనేవాడు. ఆయన లోకాన్ని జయించుటకు ఎన్నుకొన్న మార్గం... హింస. ఆయన లోకాన్ని జయించానని అనుకున్నాడే గాని కడకు ఏం కొల్పోయాడో ఆయన మరణించే సమయంలోనే తెలుసుకునట్లు చరిత్ర సాక్ష్యమిస్తుంది. 'లోకంలో ఎన్ని సాధించినా చివరకు ఏం తీసుకువెళ్ళలేమని అర్థం చేసుకున్నాడు'. చనిపోయిన చివరి క్షణంలో తెలుసుకున్న ఆ సత్యాన్ని ఆయన జీవించినంత కాలం ఎందుకు తెలుసుకోలేకపోయాడని ఆలోచిస్తే.. అప్పటివరకు ప్రపంచ చక్రవర్తిని కావాలన్న స్వార్థపూరిత ఆలోచనలతో ఉన్న తన ఆశయమేనన్నది గమనించగలం. ఆ స్వార్థపూరిత ఆశయమే నిత్య సత్యాన్ని తెలుసుకోకుండా చేసింది. ఆయనే కాదుగాని లోకంలో ఎందరో ఘనులుగా పేరొందిన వారి జీవితాలు కూడా చివరి క్షణాలలో దుర్భరంగా మారాయని చరిత్రను బట్టి మనం తెలుసుకుంటున్నాం. వారి జీవితాలు ఆరంభంలో బాగుండి ముగింపులో అలా ఎందుకు మార్పుచెందాయంటే.. వారి ఆలోచన ధోరణి సరిగాలేదనే చెప్పాలి. కీడు ద్వారా లోకాన్ని జయించాలని అనుకున్నారు. అందువల్ల చివరకు వారే లేకుండా పోయారు. వారే కాదు గాని అట్టివారందరిలోనూ కీడును జొప్పించి దేవునికి దూరంచేసి నాశనాపాత్రులుగా మారుస్తున్నది సాతాను. ఈ విషయాన్ని బైబిలు స్పష్టీకరిస్తుంది. మొదటి శాతాబ్దంలో యేసుక్రీస్తును తన వలలో వేసుకొనుటకు సాతాను ఎంతగానో ప్రయత్నించినట్లు బైబిల్లో చదువగలం. యేసుక్రీస్తు తన శిష్యులకు సాతానును 'ఈ లోకాధికారి' అని చెప్పారు. సాతాను తన తంత్రంలో పడిన అనేకులచే కీడువలన ఈ లోకాధికారాన్ని జయించానని భ్రమింపచేసింది. కాని ఆ భ్రమ స్వల్పకాలమే. యేసుక్రీస్తు మాత్రం తన ప్రేమతో లోకానికి రక్షణ (మేలు) కల్గించి సర్వాధికారియైనారు. ఇది శాశ్వత కాలం నిలిచేది. అందుక్కారణం ఆయన జీవించిన నిస్వార్థపూరితమైన జీవన విధానమే. దాన్నే సాక్ష్యంగా నాడున్న చరిత్రకారులు వ్రాసారు. అప్పటివరకున్న మనుష్యులకు తెలియని ఎన్నో క్రొత్త సంగతులను లోకానికి చెప్పారు. దేవునిని సులువుగా ఎలా తెలుసుకోవాలో తెలియజేసారు. తద్వారా దేవుని పని ఏ విధంగా చేయాలో లోకానికి చూపారు. దేవుని ప్రేమను, కరుణను, దయను యేసుక్రీస్తు జీవితంలో అగుపరచారు. అది ఆయన లోకాన్ని ప్రేమతో జయించుటకు చూపిన మార్గము. అందువల్లే ఆయన దేవుని కుమారునిగా అనేకులచే పూజింపబడుతున్నారు. ఆయన తదనంతరం శిష్యులు కూడా యేసుక్రీస్తు మార్గంలోనే నడిచారు.. క్రైస్తవులుగా క్రీస్తును ధరింపజేసుకున్నారు. 'క్రైస్తవులు' అన్న సుందర నామధారణ నేటికీ ఏనాటికైనా ఉంటుంది. ఎందుకంటే అది శాశ్వతమైనది గాబట్టి. ఆనాటి యేసు శిష్యులు కీడుకు ప్రతిగా మేలునే చేసారు. తద్వారా లోకంలో మహిమపరచబడ్డారు. మరి నేటి లోకం సంగతి....

ప్రేమించువారు తగ్గిపోతున్నారు, ద్వేషించువారు అధికమౌతున్నారు. మేలుకు ప్రతిగా కీడుకై పరుగులు పెడుతూ మిత్ర, శత్రుదేశాలంటూ వేరువేరుగా బ్రతుకుతున్నారు. వాటిలో అధికంగా క్రైస్తవదేశాలే ఉండుట శోచనీయం. అట్టి దేశాలకు దేవుడు ఏమైనా అర్థమైయ్యారా అంటే... దేవుడు పూజకు పాత్రుడైనాడేమో గాని ఆయనను తెలుసుకొనుటకు వివేకం చూపకపోవుట ఎంతో బాధాకరం. ఇది ముమ్మాటికీ దేవునికి వ్యతిరేకం. దేవుడు 'నన్ను పూజించండి' అని అనలేదు గాని 'ఆయన ప్రేమను ఎదుటివారికి పంచండి' అని కోరారు. మనదేశంలో, మన రాష్ట్రంలో అంతెందుకు మనం నివసించే చోట్లోనే శత్రువులు, స్నేహితులు ఉంటారు. కొంతమందికైతే మిత్రుల కంటే శత్రువులే అధికమన్నది మనం వింటున్న సంగతే. శత్రువులు ఎలా ఏర్పడతారు? మనం ప్రేమించుటకు బదులు అసూయపడుటవలనో లేక మన యెడల తప్పుచెస్తేనే కదా. దేవుడు నీ శత్రువుని కూడా ప్రేమించమన్నారు. మరి ఆయన మాటకు విలువివ్వాలా? వద్దా? అన్నది ఓ సారి ఎవరికి వారే పరీక్షించుకోవాలి. దేవుని నామాన్ని కలిగియున్న మనం ఆయన అడుగుజాడల్లో నడవాలంటే ఆయన మనకు అనుగ్రహించిన మేలును (రక్షణను) మన పొరుగువారికి పంచాలి. తద్వారా వారు కూడా మేలుకే గాని కీడుకి ప్రాముఖ్యతనివ్వరు. లోకంలో మన వంతు దేవుని సేవను చేస్తుంటే అదే మేలుగా మారి ఎందరికో ఆదర్శప్రాయంగా నిలుస్తుంది.

★ **కీడువలన జయింపక, మేలు చేత కీడును జయించుము.**

కీడువలన ఎందరో లోకాన్ని జయించారనుకున్నారు.. గాని నిలువలేకపోయారు. అందుకే దేవుడు ముందు మేలు చేత కీడును జయించమన్నారు. తద్వారా దేనినైనా జయించడమే కాకుండా మీ జీవితాలు భావితరాలకు మార్గదర్శకాలుగా ఉంటాయన్నారు. కీడు వలన వచ్చే నింద శాశ్వతకాలం ఉంటుంది. అలాగే మేలు వల్ల వచ్చే మహిమ కూడా శాశ్వత కాలమే ఉంటుంది. అది అందరి జీవితాల్లోను వారి నడవడికమీదే ఆధారపడి ఉంటుంది. కీడుకై వెంపర్లాడక మేలు చేయుటకై ఒక అడుగు ముందుకు వేయండి.. మిగతా తొంభైతొమ్మిది అడుగులు దేవుడే మన దగ్గరకు వేసి సంపూర్తి చేస్తారు. అట్టి దేవుని మనం కలిగియున్నాం.. అందుకు 'దేవునికి స్తోత్రము'.

**టిప్స్ :** ❊ **నెయ్యి మంచి సువాసన, రుచి కలిగి ఉండాలంటే.. ఇంట్లో నెయ్యి తయారు చేస్తున్నప్పుడు అరచెంచా మెంతులు చేర్చండి.**

❊ **కొత్త ఇంటికి వేసిన రంగులు వాసన వస్తుంటే ఇలా చేయండి.. పింగాణిపాత్రలో రాళ్ల ఉప్పువేసి ఇంట్లో అక్కడక్కడ పెడితే వాసన తగ్గుతుంది.**

❊ **కిటికీ అద్దాలపై మరకలు తొలగించాలంటే.. తడి వస్త్రానికి ఉప్పు అద్ది తుడవండి.**

## తెల్లారిందా... ఇక రాత్రివరకు
# ఒకటే ఆరాటం.. బ్రతుకు పోరాటం!

❑ **లోకమహిమే ప్రొద్దున్న లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకొనేవరకు నిన్ను నడుపుతుందా?**

❑ **నీవు చేయాలనుకున్నవి చేయకుండా లోక మహిమే దాని ఇష్టమొచ్చినట్లు లోకసంబంధ పనుల వెంట నిన్ను పరుగులెత్తిస్తుందా?**

❑ **అయితే జాగ్రత్తపడు! లేకుంటే అవిశ్రాంత జీవితంతో ఈ లోకాన తలమునకలై 'పోతావు'!**

ప్రతి దినాన్ని దేవుడు నిర్ణయించినట్లు నీ జీవితంలో గడపాలి. అపుడే యేసు ఇచ్చు సమాధానమంటే ఎలా ఉంటుందో నీకే తెలుస్తుంది. ఆ సమాధానంతో కూడిన జీవితమే మరనేకులను యేసునొద్దకు నడిపిస్తుంది. క్రైస్తవ జీవితమంటే ఇదే కదా! -బ్రదర్ వైకెయార్


# మంచి మనుగడకు మార్గము

బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల
చీపురుపల్లి



| క్రీస్తునందలి మానవుడు | క్రీస్తుకు వెలుపటి మానవుడు |
|---|---|
| 1. పాపక్షమాపణతో పవిత్రునిగా చేయబడును. అపో.కా. 2:38, 1యోహాను 1:7 | 1. సత్యమును అడ్డగించు దుర్నీతిపై దేవునికోపము బయలు పడుచున్నది. యోహాను 3:19 ; రోమా 1:18 |
| 2. ఆత్మ సంబంధమైన దేవుని ప్రతి ఆశీర్వాదము అనుగ్రహిచబడును. ఎఫెసీ 1:3 | 2. దేవుని ఆత్మీయాశీర్వాదమునకు దూరమగును. ఎఫెసీ 1:3 |
| 3. ఏ శిక్షావిధియు లేక దేవునితో సమాధానము కలిగి యుండును. రోమా 5:1, 8:1 | 3. ఇహస్నేహవాంఛతో దేవునికి శత్రువగును. యాకోబు 4:4 |
| 4. ప్రార్థించుటకు హక్కుధారుడు. 1పేతురు 3:12, 1యోహాను 5:14,15 | 4. ప్రార్థించుటర్హతయే లేనివాడు. సామెతలు 28:9 ; యోహాను 9:31 |
| 5. సత్యము గ్రహించువాడు. యోహాను 8:31,32 | 5. సత్యసంబంధికాక దుర్నీతి యందలి అభిలాషతో మోసగించు శక్తి గలవాడు. 2 థెస్స 2:10 ; యోహాను 18:38 |
| 6. సత్యము, దీర్ఘశాంతము మున్నగునవి గలవాడు. యాకోబు 1:25, గలతీ 5:22 | 6. అల్పకాల పాపభోగమునను భవించువాడు. హెబ్రీ 11:25 ; 1 యోహాను 2:17 |
| 7. శ్రమలలో ఆదరణ పొందును. రోమా 8:18,28; 2కొరింథీ 1:3,4 | 7. శ్రమలన్నియు తానే భరించవలె. 2 పేతురు 3:12 ; సామెతలు 1:22-31 |
| 8. మరణానికి సంసిద్ధుడు ఫిలిప్పీ 1:21-24 ; 2 తిమోతి 4:6-8 | 8. చావుకు సిద్దపడి యుండలేదు. లూకా 12:19,20 ; కీర్తనలు 23:4 |
| 9. పరలోక నిత్యజీవం వాగ్దానం చేయబడినది. 1 యోహాను 2:25 ; రోమా 6:22 | 9. వీనికి మరణశిక్ష ప్రాప్తించును. మత్తయి 25:46 ; 2 థెస్స 1:19 |

# దెయ్యాలున్నాయా? చూచారా!



క్రీ॥శ॥ మొదటి శతాబ్ధం అనగా అపొస్తులులు (యేసు శిష్యుల) తర్వాతి కాలంలో ఎవరైనా, ఎక్కడైనా దెయ్యాలను చూచినట్లు చరిత్రలో దాఖలాలున్నాయా? కనీసం మీ తాతముత్తాతలు, తండ్రులైనా చూచారా? చూచామని చెప్పినవారి 'మాటలను' నమ్మి వారు మీతో దెయ్యాలు ఉన్నాయని చెప్పి ఉండొచ్చు. నిజం తెల్సుకోవడానికో చిన్న పరిక్ష వారికి పెట్టండి. మీరంటే మీ తండ్రులకు, తాత ముత్తాతలకు ఎంతో ప్రేముంటుంది. మీ శ్రేయస్సునే వారు ఎల్లప్పుడూ కోరుతారు. చావుని ఎట్టి పరిస్థితుల్లోనూ వారు కోరరు. కాబట్టి మీపై వారికున్న ప్రేమను బట్టి వారిని నిజం చెప్పమనండి. అప్పుడు వారు మీ కీడును కోరలేక ఎవరో చెప్పిన అబద్ధాన్ని వీడి, మీ పైనున్న ప్రేమతో నిజం చెబుతారు. తాము దెయ్యాలను చూడలేదని! వారూ వీరూ చెబితేనే విన్నామని. అంతెందుకు ఇప్పటి వరకు మీరెప్పుడైనా చూచారా? నిజం చెప్పండి? చూడలేదు కదూ? అవును, నేనూ చూడలేదు.

## క్రైస్తవేతరులకు

క్రైస్తవులు యేసుక్రీస్తును గూర్చి ఇతరులకు సులువుగా తెలిపేందుకు

# సువార్త సులువుగా...

దేవుడున్నాడంటే అత్యధికులకు అభ్యంతరం ఉండదు. ఎవరా దేవుడు అంటే? రకరకాల జవాబులొస్తాయి. మనల్ని, సృష్టిని చేసినవాడే దేవుడని మనమంటే వారు అభ్యంతరం చెప్పరు. అలాగే కష్టనష్టాల్లో, సుఖదు:ఖాల్లో మనల్ని కాపాడేవారే దేవుడన్నా ఒప్పుకుంటారు. మరణాంతరం మనల్ని పరలోకం లో చేర్చుకుంటారన్నా నమ్ముతారు. మంచిది, ఇటువంటి భావాలున్న వారందర్నిపై వాటి విషయమై ప్రశ్నించి ఆలోచింపజేయగలగాలి. విశ్వానికి సంబంధించిన మనతో సహా అన్ని విషయాలపై చర్చిస్తూ బైబిల్‌ను బట్టి జవాబులిస్తూ వారిని ఆశ్చర్యచకితులను గావించాలి. వాటిని బట్టి ఎదుటివారికి సువార్తను సులువుగా అందించగలం. అదెలాగో తెలిపేందుకే ఈ మా ప్రయాస. అందుకు సంబంధించిన అంశాలు ఒక్కొక్కటిగా ఇకపై ఇస్తాం. సృష్టిని, మనుష్యులను గూర్చి బైబిలు తెలిపిన విషయాలెన్నో...!

### యేసుక్రీస్తు, మనుష్యులను గూర్చి తెలిపినది

"నీ తలవెంట్రుకను నలుపుగా, తెలుపుగా గాని చేయలేవు" అన్నారు యేసు. ఆ మాట పలికి ఇప్పటికి సుమారు 2వేల సంవత్సరాలైంది . ఇప్పటికెన్నో రకాల ఆవిష్కరణలు,ఔషదాలు మనిషి కనిపెట్టినా వెంట్రుకలను శాశ్వతంగా నలుపు, తెలుపు రంగులోకి మార్చలేకున్నారు. యేసు మనల్ని నిర్మించారన్నదానికి ఇది నిదర్శనం. కాబట్టే మన వెంట్రుకల స్వభావాన్ని గురించి చెప్పగలిగారు. ఇలా ఇప్పటికి ఎవరూ ఎక్కడా చెప్పలేదన్నది నిజమా? కాదా? మీరే చెప్పాలి.. అని ప్రశ్నించండి. ఆలోచన రేకిత్తించండి.

క్రైస్తవనాడు మొదటిపేజీలోను, ఇచ్చటను ఇవ్వబడింది ఇతరులను నొప్పించక సువార్త చెప్పుట ఎలాగో క్రైస్తవులకు నేర్పుటయే

వైకెయార్

# సవాళ్లు చేస్తున్న సాక్ష్యం లేనోళ్లు?!

దేవుని జ్ఞానంలేనోళ్లు, బుర్రకొచ్చింది బోధిస్తున్న, బోధించినోళ్లు, చాలెంజ్‌లు చేస్తున్నారు!

**ఇది రాష్ట్రవ్యాప్తంగా వాక్యాసక్తిగల క్రైస్తవుల్లో జరుగుతున్న చర్చల సారాంశం.**

అట్టి వారికి బుద్ధిచెప్పాలి. వారి దుర్బోధల్ని ఖండించాలి. తగు వివరణయిచ్చి వారి నోళ్లు మూయించాలి. వారి అభిమానులను యేసు వైపు మళ్లించాలన్న కోరిక బహుబలంగా వాక్యాసక్తుల్లో ఉంది. వారి కోరిక అతి త్వరలో తీరాలన్నదే వారి ప్రార్ధనల్లో ముఖ్యాంశమైందని తెలుస్తోంది. అందుకు మా వంతు ప్రయత్నం మేమూ చేస్తాం. అందుకు మీ సహాయ సహకారాలు కోరుతున్నాం. వీలునుబట్టి వాటిపై వివరణలిస్తాం. మేమిచ్చు వివరణలు బైబిలును బట్టి ఉంటాయి. అందు మీకేమైనా సందేహాలు, ప్రశ్నలు ఉత్పన్నమైతే వాటిని సవివరంగా వ్రాసి, 'క్రైస్తవనాడు' విశాఖ కార్యాలయానికి మాత్రమే పంపగలరని కోరుతున్నాం. - ఎడిటర్

## టిప్స్

❊ ముఖం మీద ముడతలు ఉంటే గుడ్డులోని తెల్లసొనకు చిటికెడు పంచదార కలిపి ముఖం మీద పావుగంట సేపు మర్ధన చేయాలి. అనంతరం గోరువెచ్చని నీటిలో ముఖం కడిగేస్తే సరిపోతుంది.

❊ స్నానానికి ముందు బకెట్ నీళ్లలో తులసి రసం కలిపితే చర్మవ్యాధులు దరిచేరవు.

❊ దుస్తుల్లో నాఫ్తలిన్ గోళీలకు బదులు, లవంగాలు పెడితే అవి అరోమా వాసన వెదజల్లుతాయి.

క్రైస్తవులకు, సీనియర్ సిటిజన్స్‌కు రుణములపై ప్రత్యేక రాయితీ!

అమృత వర్షిణి మ్యాక్స్ లిమిటెడ్

సేవింగ్స్ & క్రెడిట్ సొసైటీ

మరిన్ని వివరములకు సంప్రదించండి.
ఫోన్ : 0891-6002999



డైరెక్టర్
సిహెచ్. ప్రభాకర్

అమృతవర్షిణి

మ్యూచువల్లి ఎయిడెడ్ కో - ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

రిజిష్టర్డ్ నెం. AMC/VSP/DCO 2012/3008 ఫోన్ : 0891-6002999

- మెంబర్లుగా చేర్చుకోబడును.
- డిపాజిట్లు స్వీకరించబడును.
- డిపాజిట్లపై నెలసరి ఆదాయం/
- పెన్షన్ పొందవచ్చును.
- డిపాజిట్లపై, భూములపై, బంగారు ఆభరణములపై రుణాలు ఇవ్వబడును.

| కాలం | వడ్డీ (%) |
|---|---|
| 12 నెలలు | 12 % |
| 24 నెలలు | 13 % |
| 36 నెలలు | 13.5 % |
| 48 నెలలు | 14 % |
| 60 నెలలు | 15 % |

ఆఫీస్ : డోర్ నెం. 47-9-34, ELR విజన్ ప్లాట్ నెం. 102, మొదటి అంతస్తు, ద్వారకానగర్ 3వ లైను, విశాఖపట్నం - 530 016.

## చాకిరేవు

-ఎడిటర్

# రహస్య కానుక సాతాను తంత్రం

### కానుకను రహస్యంగా ఇచ్చేవారి కోసం...

ప్రభువునందు ప్రియులకు ఒక మహత్తర వివరణను మరోసారి ఇస్తున్నాం. మీరును చదివి ఇందున్న సంగతులను గ్రహించాలని మేమెంతో కోరుతున్నాం. 'కానుక'ను గూర్చి మనం ఆలోచిస్తూ దేవుని గ్రంథాన్ని పరిశోధిస్తూ ముందుకు సాగుదాం. ప్రార్ధనా మందిరాల్లో కానుక ఇస్తున్నపుడు రహస్యంగా ఇచ్చువారు అత్యధిక శాతం కనబడతాడు. ఎందుకలా ఇస్తున్నారని ఆలోచిస్తే ముందుతరం కాపరుల, నాయకుల బోధనలే అందుకు కారణమని సులువుగా గ్రహించ వచ్చును. ఒకనాడు అలాంటి బోధనలు విన్న నేటి తరం వారును అదే వరవడిని పాటిస్తున్నారు. అంతేగాని దేవుని ఉద్దేశాన్ని బైబిలునందు ఎరుగుటకు ప్రయత్నించుటలేదని అన్పిస్తుంది. బైబిలును, అందున్న లేఖనాలను సరిగ్గా చదవక అక్షరదోషాలతో చదువుటవలనే పాత తరం వారు కానుక విషయమై సరిగా అవగాహన చేసుకోలేదని మనం గ్రహించవచ్చును. క్రైస్తవుల్లో అత్యధిక శాతం వారు సంఘంలోపల, వెలుపల ఎవరికైనా



కానుకిచ్చునపుడు రహస్యంగా ఇస్తుంటారు. ఎందుకంటే వారికి అలాగునే బోధింపబడింది. బోధను బట్టి బైబిలును పరిశోధించకపోవుట వల్ల సంఘంలో అత్యధిక శాతం ఉన్నత విద్యనభ్యసించిన వారున్ననూ, వారేగాక బైబిల్లో పండితులనుకుంటున్నవారు కూడా కానుకలు రహస్యంగా ఇచ్చువారి జాబితాలో చేరిపోతున్నారని మనకు స్పష్టంగా తెలుస్తుంది. విద్యార్హతలు ఉన్న వీరికి బైబిలు అర్థంకాలేదందుమా? వారు సరిగ్గా చదవలేదందుమా? లేక తమకు అవగాహనలోకి వచ్చిన సత్యాన్ని సంఘంలో ఘనంగా ప్రకటించు ధైర్యం లేదందుమా? ఆలోచించాలి! బైబిలు కానుకను ఎలా ఇవ్వమంటుంది? ఒకసారి లేఖనాలు చదువుదాం. ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాటల్లో 'రెండు కాసులు' ఇచ్చిన బీద విధవరాలు ఘనపర్చబడింది. ఆమె కానుక పెట్టెలో 'రెండు కాసులు' వేయుట ప్రభువు స్పష్టంగా చూచారు. అక్కడున్న వారికి ఆ కానుకను బయల్పరచారు. ఆలాగుననే అక్కడున్న గొప్పవారి కానుకలను గూర్చి కూడా మాట్లాడుతూ వారికున్న సమృద్ధిలో నుండి కొంత ఇవ్వగలిగారని చెప్పారు. యేసుకు మల్లే దేవుడు కూడా తనకు దశమభాగం ఇవ్వమన్నట్లు పాత నిబంధనలో చూస్తాం. అంటే నూటికి పదిశాతం. అనగా నూటికి పదిరూపాయలు. ఇక్కడ కూడా లేఖనం స్పష్టంగా కానుక ఎంత అని బయల్పరుస్తుంది.

### ఇక ఇచ్చిన కానుకలను గూర్చి చూద్దాం....

సంఘాల్లో కొందరు బోధకులు కానుకలతో మాకేం పనిలేదు. వాటిపైమేం ఆధారపడం అంటూ గొప్పలు పోతుంటారు. అలాంటి వారు తెలుసుకోవాల్సిన సంగతేమంటే కానుకలతో మీకేంపని లేక పోవచ్చు కాని దేవునికి చాలా పని ఉందని తెలుసుకోండి. ఆయన దృష్టి కానుకల పెట్టెపై కూడా ఉంటుందని బీదవిధవరాలు సన్నివేశంతో బైబిల్ సాక్ష్యమిస్తుంది. క్రైస్తవులు కానుకల విషయంలో బహు జాగ్రత్తగా ఉండాలి. మీరేం చేస్తున్నారో మీ సామర్థ్య మేపాటిదో మీరెంత ధారాళంగా కానుకలేస్తున్నారో చూచే దేవున్నే కలిగి ఉన్నామని ఎల్లపుడు గుర్తుంచుకోండి. లేఖనాలను బట్టి మన క్రియలుండాలే గాని మనిష్టమొచ్చినట్లుండరాదు సుమా! మొదట్నుండి మేమలాగే చేస్తున్నాం, మేమంతే అనరాదు. మేము మారలేము అని అసలనరాదు. ఇంతకూ రహస్యంగా ఇచ్చేది ఏంటి? బైబిలు ఏమంటోంది? రహస్యంగా ఇచ్చేది 'ధర్మము'. బిక్షగాళ్లకు మనం వేసేది ధర్మం. ప్రభువైన యేసుక్రీస్తు రహస్యంగా ఇవ్వమన్నది 'ధర్మము' కానుక కాదు సుమా! గ్రహించండి. లేఖనాన్ని చూడండి...

**★ నీవైతే ధర్మము చేయునపుడు 'నీ ధర్మము రహస్యముగా నుండు నిమిత్తము' నీ కుడి చెయ్యి చేయునది నీ యెడమచేతికి తెలియక యుండవలెను**

ప్రియులారా! కానుక– ధర్మములను గూర్చి కొంత మట్టుకు తెలుసుకున్నారని నమ్ముతున్నాం. బైబిలును మరింత తెలుసుకొనుటకు మీ సందేహాలను వ్రాయండి. తగువివరణ పొందండి. లేఖనాలయందేమి ఉన్నదో గ్రహించి పాటించండి. అలా కానియెడల దేవుని తీర్పులో దోషులుగా మీరు పరిగణింపబడవచ్చు.

లేఖనాలను గౌరవిస్తూ కానుకలను ఇకపై రహస్యంగా వేయరని, ఇవ్వరని నమ్ముతున్నాం. ఎందుకంటే రహస్యంగా ఇచ్చేది ధర్మము. దేవునికి ధర్మము చేసేంతటిస్థితి మానవులమైన మన కుంటుందా...?! ఇంత తెలిసినా ఇంకా మేమలాగే చేస్తాం అని మీరంటే దేవునికి ధర్మము చేసే స్థితికి మీరెదిగిపోయారని మా బోటివాళ్ళందరూ అనుకుంటారు. బైబిలునందు ఎందరికో తెలియని వివరణలు ఇప్పటికెన్నో క్రైస్తవనాడులో వచ్చాయి. ఇక ముందూ వస్తాయి. క్రైస్తవనాడు కొరకు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి.. బలపరచి పత్రికను విస్తరింపజేయండి. అదే మీరు మాకిచ్చిన మహత్తర కానుక.

**దేవునికైనా, సేవకులకైనా ఇకపై మీరిచ్చే 'కానుక' బహిరంగా ఉండాలి.**



పి.డి. సుందర్రావు

## దుర్బోధకులెవరు?!

# 'మెల్కీసెదెకు'

**మెల్కీసెదెకు యేసుక్రీస్తు అని పి.డి. సుందర్రావంటే దేవుని దూతని బొంకూరి అంటున్నారు?!**



బొంకూరి జాన్

ఒకరు జయశాలినని చెప్పుకునే పి.డి. సుందర్రావు (విశాఖ).


మరొకరు ఆయన దగ్గర డాక్టరేటు తీసుకున్న డా. బొంకూరి జాన్ (హైద్రాబాద్).

**ఇంతకూ ఇద్దర్లో ఎవరిది బొంకు?! మరెవరిది నిజం?! లేక రెండూ బొంకులేనా?!**

*పాఠకుల స్పందన బట్టి మిగతా వివరణ వ్రాయగలం.*

అనేకుల స్పందన.. దానిపై 'క్రైస్తవనాడు' ప్రతి స్పందన!

'క్రైస్తవనాడు'ల్లో ఇవ్వబడిన పై ప్రకటనపై అనేకులు అనేక రకాలుగా స్పందిస్తున్నారు. కొందరు అందుకు సంబంధించిన వివరణ ఫోన్లలో చెపుతామంటున్నారు. వారందరికీ మా విన్నపమొకటే! మీ వివరణలు లేఖనాలను ఉటంకిస్తూ వ్రాసి **'క్రైస్తవనాడు' బాక్సు నెం. 2 , ఆదర్శనగర్, విశాఖపట్నం -40** కు పంపమని కోరుతున్నాం.




## సేవన్నది ఒకప్పుడేనా..? ఇప్పుడు లేదా...?!

కొండల్లోను, కోనల్లోను, అడవుల్లోను, గ్రామాల్లోను, రవాణా సదుపాయల్లేని ప్రాంతాల్లోను క్రీస్తునెరుగని వారికి 'సువార్త' చెప్పి... సహకరించేది మీ జీవితాల్లో ఒకప్పటిదేనా? లేక ఇప్పుడూ ఉందా?

అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఉండాలి. జీవితాంతం వరకు మన బ్రతుకుల్లో అట్టి పరిచర్య కన్పడాలి. అలా ఉన్నవారే క్రీస్తు పరిచారకులు. అప్పటి సేవనుబట్టి దేవుడిచ్చిన దాంతో ఇప్పుడు విలాసాలు వెలగబెట్టువారు దేవుని ఆశను అడియాశగా మార్చినవారే. ఇది అనేకమంది లేఖనపండితుల మాట! చెవినబెట్టి ఆచరించండి. మరింత దీవెనకు పాత్రులవండి. దేవుడిచ్చిన దాంతో సేవ చేయక దోచుకున్నవారు, దాచుకున్నవారు లోకంలో సాక్ష్యం పోగొట్టుకొని నశించుట చూచాం. కాబట్టి దైవచిత్తానికి వ్యతిరేకులై దైవోగ్రతకు పాత్రులవకండి. జాగ్రత్త సుమా.

# అధికారముల పిచ్చిలో క్రైస్తవులు!

రెవ రైట్ రెవ మోస్ట్ రెవ ట్రెజరర్ సెక్రటరీ డాక్టర్ బిషప్ ప్రెసిడెంట్

యేసుక్రీస్తును అనుసరించు వారే క్రైస్తవులు. వారిలో ఎవరైనా నేను గొప్పంటే కాదు నేనే గొప్ప అనుకున్నవారు దౌర్భాగ్యులే గాని క్రైస్తవుకారు. యేసుని వెంబడించే ఆనాడున్న శిష్యుల్లోనే నేనే గొప్పన్న భేదాలు తలెత్తినట్లు బైబిల్లో చూడగలం. వెంటనే మన ప్రభువైన యేసు వారి పాదాలు కడిగినట్లు చూడగలం. వారికి పూజార్హుడైన ఆయనే వారి పాదాలు కడిగి వారిని తన తగ్గింపుతో సిగ్గుపరచారనే మనం భావించొచ్చు. ఎందుకంటే వారు ఆయనకు శిష్యులు. ఆ లెక్కన చూస్తే శిష్యులెంతగా తగ్గించుకోవాలి? ఆలోచించండి. దేవుడా సందర్భాన్ని వారికి అది దృష్టాంతముగా సంభవింపజేసి మనకు బుద్ధి కలుగుటకై బైబిల్లో వ్రాయించారు. ఇప్పుడు చెప్పండి. క్రైస్తవులకు లోకస్థులవలే పదవీకాంక్షలుండొచ్చా? ఉంటే అట్టి వారిని ఏమనాలో మీకీపాటికే అవగతమైయ్యుంటుందనే నా నమ్మిక. ప్రెసిడింట్ అంటే అధ్యక్షుడని తెలుగులో అర్థం. ఎవడైనా అధ్యక్ష పదవిని ఆపేక్షిస్తే మంచిదనే దేవుడన్నారు! ఎందుకూ? ఓసారి ఆలోచించండి. ఎందుకంటే సమాజంలో మంచిగా జీవిస్తూ దైవానుకూలమైన జీవితం కలిగుంటారని! నమ్మబుద్ధి కావట్లేదా? నమ్మాలి మరి! అధ్యక్షుడనే వారికి ఉండాల్సిన అర్హతలు బైబిల్లో ఎంచక్కా వ్రాయించారు దేవుడు. ఆయా అర్హతలున్న వారెవరైనా అధ్యక్షునిగా ఉండొచ్చు. అవి లేకుండా లోకంలో ఆధిక్యత వస్తుందేమోనన్న భ్రమతో ఆయా పదవుల కోసం వెంపర్లాడే ప్రతి వారూ దుష్టుని సంబంధులే. దైవ సంబంధులు కానేరరు. క్రీస్తు శిష్యులసలే కారు.

పనికి మాలిన రిజిస్ట్రేషన్లు చేసుకొని అధికారాలు ఉన్నాయనుకుని భ్రమలో జీవించు వారెందర్నో లోకంలో చూడగలం. వారంతా భ్రమపరచు ఆత్మకు దాసులు. 'క్రైస్తవనాడు' ను అభిమానించి దేవుని వాక్యపులోతులను ఎరుగుతున్న వారందరూ దైవాత్మకు దాసులు కావాలి. తద్వారానే క్రీస్తుకు దాసులవగలరు. క్రైస్తవులకు అధికారాలను అవసరాన్ని బట్టి దేవుడే దయచేస్తారు. అందెట్టి సందేహము వలదు. సొంతంగా ప్రయాసతో పనికిమాలిన గుర్తింపులేని, మహిమలేని సంస్థలను స్థాపించి తగుదునమ్మాయని తిరిగే వారు కించపరచబడకమానరు. దేవుడిచ్చు వాటికై ఆశించండి. అప్పుడు ఆయనే మనల్ని అందరిచే గౌరవంపొందేట్లు చేస్తారు. అంతేగాని ఏదో నలుగుర్ని.. అందునా పనికి మాలిన వారిని, సాక్ష్యం లేని వారిని పోగేసుకొని దర్పం వెలిబుచ్చుట క్రైస్తవులకు తగదు. అధికారములు దేవుని వలన నియమింపబడియున్నవన్నది బైబిల్ భరోసా. ఆ భరోసానే మనకు ఆదరణగా ఉండాలి. పనికి మాలిన, గుర్తింపున్న, గుర్తింపులేని ఎన్ని సంస్థల్లో నీవున్నా అవి 'లోకానికి' సంబంధించినవే! అలా ఎన్ని సంస్థల్లోనైనా నీవు ఓ పెద్దవని అనుకొంటే అది ఆఖరుకి నిన్ను దేవునిలో పతనానికే తీసుకెళ్తుందని గ్రహించాలి. 'దేవుని సేవంటే సంస్థల్లో పెద్దరికం కాదు. మన ఇంటివారికి, ప్రక్కింటి వారికి, హితులకు అవకాశమున్నంతలో అనేకులకు క్రీస్తు జనన మరణ పున:రుత్థానాలను బయల్పరచుట. అందుకు తగ్గ జీవితం ఈ లోకంలో మనం జీవించుట'. క్రీస్తునిబట్టి మన జీవితం, మన భార్యాపిల్లల ప్రవర్తనా ఇతురులకు మహిమకరంగా ఉండాలి. అది అనేకుల్లో చర్చలకు కారణమవ్వాలి. దేవుడు మమ్మును అట్టి విధంగా జీవింపజేస్తూ బలపరుస్తున్నందుకు 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ..

(పాఠకుల స్పందనబట్టి ఈ ఆర్టికల్‌ను మరింత విస్తరిస్తాం.)

*- బ్రదర్ వైకెయార్*




మనలో చాలామందికి చాక్లెట్ హాని చేస్తుందనే తెలుసు. అలాగే విన్నాం కూడా. అదంతా తప్పని ఇప్పుడంటున్నారు. చాక్లెట్ తింటే కలిగే మేలుల్లోకొన్ని... చాక్లెట్‌లో కెఫిన్, కాపర్, కోకో, ఫాలీఫినాల్స్, సెరటోనిన్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి శరీరానికి అవసరమయ్యే పదార్థాలున్నాయట.

☛ కెఫిన్... నరాల వ్యవస్థను సక్రమంగా ఉంచడమేగాక పటుత్వాన్ని పెంచుతుంది.

☛ కాపర్... శిరోజాలకు సౌందర్యాన్నిస్తుంది.

☛ కోకో... రక్తంలోని కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

☛ ఫాలీఫినాల్... యాంటీ యాక్సిడెంట్స్‌లా పనిచేస్తూ, గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.

☛ సెరటోనిన్... నాడీ వ్యవస్థ పనితీరుకు దోహదపడుతుంది.

☛ కాల్షియం మెగ్నీషియం... ఇది ఎముకలకు దృఢత్వాన్నిస్తాయి.

☛ ఫాస్ఫరస్ ఐరన్... రక్తహీనత లేకుండా చూస్తాయి.

అబ్బో! చాక్లెట్ ఇంత ఉపయోగమా? అన్పించట్లేదూ! దేనిలోనైనా 'అతి' అనర్థాలకు దారితీస్తుందన్న పెద్దల మాట ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి.

## సౌందర్య చిట్కాలు

❊ టేబుల్ స్పూన్ పచ్చిపాలలో దూదిని ముంచి దాంతో ముఖంపైన వలయాలుగా కదుపుతూ తుడవాలి. అలాగే గొంతు, మెడపైన పైనుండి క్రిందివైపుగా స్ట్రోక్స్ ఇవ్వాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. దీని వల్ల ముఖంపై ఉన్న జిడ్డు, మురికి, మృతకణాలు తొలగిపోతాయి.

❊ తొక్కతీయని కీరాను చక్రాలుగా కోసుకోవాలి. కీరముక్కతో ముఖం, మెడ, వీపుపైన వలయాలుగా రబ్ చేయాలి. పదిహేను నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి.

### లోకోక్తి :

➤ తప్పుపట్టుకోవడం కన్నా ఆ తప్పుని సరిదిద్దుకునే అవకాశాన్ని ఇవ్వడమే మిన్న. మానవత్వానికి అసలైన కొలమానం క్షమాగుణమే.

# క్రొత్త మనస్సు నీకు వచ్చును



బ్రదర్ జె. ఫిలిప్

***"యెహోవా ఆత్మ నీ మీదికి బలముగా దిగివచ్చును; నీవు వారితో కలిసి ప్రకటన చేయుచుండగా నీకు క్రొత్త మనస్సు వచ్చును." -(1 సమూ 10:6)***

క్రీస్తును నమ్మిన తర్వాత ఆయనను వెంబడించి, ఆయన మార్గములలో నడుచుకొనుటకు ఒక క్రొత్త మనస్సు మనకు అవసరమైయున్నది. ఒక వ్యక్తి క్రీస్తును వెంబడించునప్పుడు ఎటువంటి మనస్సు కలిగి వెంబడించుచున్నాడో పరిశీలనగా తెలుసుకోవడం అవసరం. ఇశ్రాయేలీయులకు ఒక రాజును నియమించవలసినప్పుడు దేవుడు వారిలోనుండి సౌలు అను వ్యక్తిని ఎన్నుకొనెను. ***సౌలు సమూయేలునకు కనబడగానే యెహోవా-ఇతడే నేను నీతో చెప్పిన మనిషి ఇదిగో ఇతడే నా జనులను ఏలునని అతనితో సెలవిచ్చెను. (1 సమూ 9:17) అప్పుడు సమూయేలు తైలపు బుడ్డి పట్టుకొని సౌలు తలమీద తైలముపోసి అతని ముద్దు పెట్టుకొని యెహోవా నిన్ను అభిషేకించి తన స్వాస్థ్యము మీద అధిపతిగా నియమించియున్నాడు.... (1 సమూ 10:1)***

సౌలును రాజుగా నియమిస్తూ అతనికి రాజ్యాధికారంతోపాటు క్రొత్త మనస్సును, తన ఆత్మబలమును ఇవ్వాలని దేవుడు ఆశించెను. అందుకొరకు ప్రవక్తయైన సమూయేలు ద్వారా సౌలును అభిషేకించెను. అప్పటి వరకు సౌలు తన తండ్రి యొద్ద ఒక భాగ్యవంతునిగా పెరిగెను. అతడు బహు సౌందర్యము గల యౌవనుడు, ఇశ్రాయేలీయులలో సౌలు వలె అందముగా మరెవరునులేరు. అయితే సౌలు మనస్సు అతని రూపమువలె సరిగా లేకుండుట దేవుడు చూచెను. దేవుడు నియమించు పని ఉన్నతమైనది. స్వార్థము, పక్షపాతబుద్ధితోకాక నీతిన్యాయములతో మాత్రమే ప్రజలందరిని తన సొంతబిడ్డలవలె పరిపాలించవలసియున్నది. ప్రజల అవసరతలను గుర్తించి, వాటికై తగిన జ్ఞానముతో ఏర్పాట్లు చేయవలసియున్నది. అతన తండ్రి యింట సౌలు పెరిగిన రీతి అందుకు తగినట్లుగాలేదు. అతడెన్నడును దేవుని మార్గములను గూర్చి నేర్చుకున్న వ్యక్తి కాడు. ఆ సమయమున ఇశ్రాయేలీయులందురు వారిపై యుద్ధమునకు బయలుదేరివచ్చిన అమ్మోనీయుల రాజైన నాహాషు వలన ప్రాణ భయముతో నుండగా సౌలయితే తప్పిపోయిన తన తండ్రి యొక్క గార్ధభములను వెదకుటలో ఆసక్తి కలిగియున్నాడు.

దేవునిప్రజలకు క్షేమము కలిగించు సంగతుల యందు అప్పటికి అతనికి మనస్సు లేకుండెను. దైవసంగతులను భోదించు ప్రవక్తయగు సమూయేలును అతడు ఎరుగడు. అంతక ముందెన్నడు ప్రవక్తయగు సమూయేలు నొద్దకు వచ్చి దైవసహవాసము కలిగియుండలేదు. అటువంటి వ్యక్తి కేవలం తప్పిపోయిన తన తండ్రి యొక్క గాడిదలను గూర్చి మాత్రమే విచారణ చేయడానికి వచ్చి యున్నాడు. ఎంత విచారకరం! గమనించండి, సౌలు యొక్క క్రియలు అతని అంతరంగమును బహిర్గతం చేస్తున్నాయి. అతని మనస్సును దేవుడు గమనించినప్పుడు ఆయన ఉద్దేశ్యమునకు ఏమాత్రమును తగిన విధముగా లేకుండెను. దేవుని చిత్తమును గ్రహించి, ఆయన న్యాయవిధుల ననుసరించి ఇశ్రాయే లీయులను పరి పాలించుటకు తగిన హృదయస్థితి అతనికి లేదు.

అయితే దేవుడు ఒకక్రొత్త మనస్సు అతనికి యివ్వడానికి యిష్టపడుతున్నాడు. అందుకై సౌలును తన ప్రవక్తలగు వారి సహవాసమునకు చేర్చెను. వారితో కలసి ప్రకటన చేయచుండగా దేవుని ఆత్మబలముగా అతని మీదికి వచ్చెను. ***వారు ఆ కొండదగ్గరకు వచ్చినప్పుడు ప్రవక్తల సమూహము అతనికి ఎదురుపడగా దేవుని ఆత్మ బలముగా అతని మీదికి వచ్చెను. అతడు వారి మధ్యను ఉండి ప్రకటన చేయుచుండెను. (1 సమూ 10:10)*** విలువైన దేవుని పని సౌలు జీవితంలో జరుగుట మనం గమనించగలం.

దేవుడు అతనిలోనుండి పాత మనస్సును తొలగించి అతనికి క్రొత్త మనస్సు అనుగ్రహించెను. మనము నూతన పరచబడుటకు దేవుడు కోరుచున్నాడు. మనకు అప్పగించు భాధ్యతలను పొందుటకు మునపే మనకు ఒక క్రొత్త మనస్సు అవసరం. మన స్వభావము నూతన పరచబడకుండా విలువైనవి మనం పొందుకున్నప్పటికి వాటిని మనము దైవస్వభావముతో వినియోగించలేము. దేవుని స్వభావము ఎంత ఉన్నమైనది!

మనలను శుద్ధిచేసిన తదుపరి మాత్రమే ఆయన మనకు విలువైన వాటిని యివ్వడానికి యిష్టపడుచున్నాడు. దేవుడు అనుగ్రహించు మనస్సు ఆయన చిత్తమును జరిగించుటకు మనలను ప్రేరేపించును.

లేఖనమేమి చెప్పుచున్నది ***నూతన హృదయము మీ కిచ్చెదను, నూతన స్వభావము మీకు కలుగజేసెదను, రాతిగుండె మీలోనుండి తీసి వేసి మాంసపు గుండెను మీకిచ్చెదను. నా ఆత్మను మీయందుంచి, నా కట్టడల ననుసరించువారినిగాను నా విధులను గైకొనువారినిగాను మిమ్మును చేసెదను. (యెహె 36:26,27)***

ప్రభువైన క్రీస్తు మారుమనస్సు పొందుటను గూర్చి భోదించారు. మారుమనస్సు అనగా మనము క్రీస్తునొద్దకు తేబడినప్పుడు కల్గియున్న మనస్సును విడచి ప్రతిగా పొందవలసిన పరిశుద్ధమైన దేవుని మనస్సే కదా! అవును ప్రభువు మన అంతరంగమునందు సత్యముతో కూడిన మనస్సును నూతనముగా పుట్టించును. నీవు మారుమనస్సుపొంది, ఒక శుద్ధ హృదయము కల్గియున్నయెడల దేవుడు నీలో నివసించును. ***కాగా ఎవడైనను క్రీస్తునందున్నయెడల వాడు నూతన సృష్టి; పాతవి గతించెను, ఇదిగో క్రొత్తవాయెను; సమస్తమును దేవునివలననైనవి; (2 కొరింధి 5:17)*** మనలో పాత వ్యక్తి యొక్క స్వభావము చనిపోయినప్పుడు మాత్రమే మనము మరొక నూతన సృష్టిగా దేవునిచే మార్చబడుచున్నాము. మన సొంత చిత్తము చనిపోకుండా దేవుని చిత్తమును జరిగించలేము, అట్టిది అసాధ్యము. పైకి ఇతరులకు కనుబడు విధముగానుండు పాపములను మనము విడిచి భక్తిగలవారిగా మెలుగుచునుండవచ్చు. అయితే చిక్కులుబెట్టు హృదయపుగర్వము, చెడుతనము, దురాశ, అవిధేయత, ఉన్నతస్థితి వలన కలుగు అతిశయము, డంబము కొనిసార్లు దేవుని మనస్సును మనము కోల్పోవునట్లు చేయును. ఆసంధర్భాలు దేవుని ఆత్మ మనలను విడిచిపోవునట్లు చేయును. అంతేకాక తుదకు దురాత్మచేత మనము నడిపించబడు స్థితి ఏర్పడవచ్చును. ఖచ్చిత్తముగా సౌలు జీవితంలో కూడా యిటువంటి పరిస్థితి ఏర్పడెను.

సౌలు కేవలం రెండు సంవత్సరములు మాత్రమే దేవుని మనస్సు, దేవుని ఆత్మచేత నడిపించబడెను. అతడు అమాలేకీయులను హతము చేయు విషయములో దేవుని ఆజ్ఞను గైనకపోవుటవలన, దేవునికి అవిధేయుడగుట వలన దేవుని ఆత్మ అతనిని విడిచిపోగా, దేవుని యొద్దనుండియే దురాత్మ ఒకటి వచ్చి అతనిని ఆవరించెను. ఆ దురాత్మచేతనే అతని బ్రదుకు దినములన్నియు నడిపించబడెను. వాస్తవముగా సౌలు రాజ్యమును ఇశ్రాయేలీయుల మీద సదాకాలము స్థిరపరచుటకు దేవుడు తలచియుండెను, అయితే దేవుని చిత్తానుసారమైన మనస్సు సౌలు కోల్పోయినప్పుడు సౌలును ఇశ్రాయేలీయుల మీద రాజుగా నిర్ణయించినందుకు దేవుడు పశ్చాత్తాప పడెను. తుదకు రాజుగా నుండకుండ సౌలును దేవుడు విసర్జించెను. తిరిగి వేరొక వ్యక్తిని అనగా దేవుని చిత్తానుసారమైన మనస్సు గలవానిని కనుగొన వలసివచ్చెను. క్రీస్తు మన యొద్దనుండి కోరుచున్న దేమి? అర్పణలు, కానుకలు మాత్రమేనా? మనలో పాతవి ఎప్పుడు గతియించును, ప్రాచీనస్వభావము సిలువ వేయబడు సమయమెప్పుడు వచ్చును. ప్రభువు తన యొద్దకు వచ్చిన ప్రతివారును నూతన పరచబడవలెనని ఆశిస్తున్నారు. మన అంతరంగస్వభావము మారులేనిదైయుండగా క్రీస్తును గూర్చి ఎటువంటి సత్యము మనలోనుండి బయటకు వెళ్ళగలదు?. వినయముతో కూడిన నీతి మనలో స్థాపించబడునా?. మార్పుచెందిన అంతరంగము క్రీస్తునకు ఒక విలువైన కానుక. పాత స్వభావమును విసర్జించి క్రీస్తుపోలికగా మార్పుచెందుదముగాక!

# నీకూ తోడై ఉంటాడు...

**అని నమ్మిస్తుంటారు.!**



అబ్రహామును దీవించిన దేవుడు నిన్ను దీవిస్తాడు.. హిజ్కియాను బాగుచేసి ఆయుస్సును పెంచిన దేవుడు నీకు అలాగే చేస్తాడు. వారికి తోడైయున్న దేవుడు నీకూ తోడై ఉంటాడు... ఇలా అనేక మందిని గూర్చి బైబిల్లో వ్రాయబడి ఉన్న వాటిని ఎత్తి చెబుతూ విశ్వాసులను మభ్యపెడుతున్న బోధకులు ఎక్కువగానే కన్పడుతున్నారు. మభ్యపెడుతున్నారని ఎందుకు అన్నానంటే... విశ్వాసులకు అలాంటి బోధలతో ధైర్యపరచుట, సంతోషింపజేయుట మంచిదే కాని అంతకు ముందే ఆయా సేవకులు దేవునియెడల జీవించిన విధానాన్ని మరియు దేవుని కొరకు వారు చేసిన కార్యాలను తెలియజేయాలి. వారందరూ అలా చేసారు కాబట్టే దేవుడు వారిని అనేక రకాలుగా ఆశీర్వదించారని ఖండితంగా చెప్పాలి. లేకుంటే దేవుని కోసం ఏ కార్యాలు చేయని వారిని దేవుడు ఆశీర్వదించరని అందరు గుర్తించుట మేలు. ఏమీ చేయనివారిని ఆశీర్వదించుకుంటూ పోతుంటే ప్రపంచవ్యాప్తంగా బద్ధకస్తులను తయారుచేసిన ఫాక్టరీని దేవుడు పెట్టినట్టే. 'బద్ధకస్తులు దరిద్రులగును' అని బైబిలు నిర్ధ్వందంగా చెబుతుంది. దేవునిని బద్ధకస్తులను తయారుచేసే కర్మాగారానికి అధినేతగా మీ తప్పుడు బోధలవలన చేయకండి.

## నమ్మాలి మీరు..!

**★ నా జనులలో దుష్టులున్నారు... వారి యిండ్లు కపటముతో నిండియున్నవి, దాని చేతనే వారు గొప్పవారును ఐశ్వర్యవంతులును అగుదురు. వారు క్రొవ్వి బలిసియున్నారు. అంతేకాదు అత్యధికమైన దుష్కార్యములు చేయుచున్నారు... అట్టి వారిని చూచి నేను శిక్షింపకయుందునా? అట్టి జనులకు ప్రతి దండన చేయకుందునా?**

**చదివారుగా! అది దేవుని మాట. నెరవేరక తప్పదు. ఇప్పటికే అట్టివారెందరో నశించిపోయారు. ఇంకా అనేకులు యేసుక్రీస్తు సేవ పేరున ధనాన్ని సంపాదించి గొప్పవారై విలాసాలు వెలగబెడుతున్నారు. నశించిపోయినవారి కోవలో వీరు చేరకూడదన్నదే మా కోరిక. కాబట్టి దేవుడు శిక్షింపక మునుపే అట్టి ఐశ్వర్యవంతులు మేలుకొనాలని తెలియజేస్తున్నాం.**

**ఆచరించాలి మరి..!**

## మీకోసం... చిట్కాలు!

◆ కుట్టుమిషన్ సూదులు పదును తగ్గినట్లనిపిస్తే దారాన్ని తొలగించి సాండ్‌పేపర్‌ను కుట్టాలి.

◆ సూదులు తుప్పుపట్టినట్లయితే వాటిని నేరుగా మంట తగిలేటట్లు కాని వేడి తగిలేటట్లు కాని ఉంచాలి. వేడెక్కిన సూది నుంచి తుప్పు రాలిపోతుంది. అప్పుడు సబ్బుతో కడిగితే కొత్తవాటిలా ఉంటాయి.


◆ వేజలిన్ కాని కోల్డ్‌క్రీమ్ కాని అయిపోయిన తర్వాత ఆ డబ్బాల్లో ఉంచితే సూదులు తుప్పు పట్టవు.

◆ పొరపాటున సూది కింద పడిపోయినట్లయితే... దానిని వెతకడానికి సూది పడిన ప్రదేశంలో ఆయస్కాంతాన్ని ఉపయోగించాలి. సూది అయస్కాంతానికి అతుక్కుంటుంది.

## అవునా? కాదా?

**సహకారం** : కొంతమంది తమకు సహాయము చేసే స్తోమతున్నా తమతో అనుబంధం ఉన్నవారికేతప్ప మరొకరికి సహాయము చేయరు. తమతోనే కాదు గాని యేసుతో అనుబంధము ఉన్నవారందరికీ చేతనైతే సహాయము చేయాలని అనుకోరు. కొంతమంది సహాయము చేయకపోగా చేసేవారికి అడ్డుతగులుతున్నారు. **నిజక్రైస్తవులకు తెలిసేది హెల్ప్ గాని సెల్ఫ్ కాదు.** లేకపోతే ఆ క్రైస్తవ్యం నామకార్ధమే తప్ప యదార్ధంకాదు. యదార్ధంగానున్నవారికే తినడానికి పదార్ధం చివరకు పరమార్ధం లభిస్తుంది.

**ఆత్మకోసం ఆరాటం:** దేవుడు ధనవంతుడు, సర్వలోక చక్రవర్తి అయిననూ నశించుపోతున్న ఆత్మలపట్ల భారము కలిగి పరలోకమునుంచి దీనుడుగా దిగి వచ్చాడు. ఒక్క ఆత్మకొరకు (సమరయ స్త్రీ కొరకు) మిట్ట మధ్యాహ్నవేళ బహుదూరమునుండి అలసి వచ్చాడు. ఆత్మను రక్షించుటకు, బలపరచుటకొరకు సుఖబోగాలు, ఘనతలు ఎంచుకొనక యేసు ప్రయాసపడ్డాడు. మనలో అనేకులు ప్రసంగించుటకు , ఘనత పొందుటకు పెద్దపెద్ద సంఘాలంటేనే ప్రాముఖ్యతనిస్తున్నారు. వీరు ప్రభువు కంటే గొప్పవారా? ఆయనకంటే ప్రసంగీకులా? మరియు ఆయన జక్కయ్య ఆత్మను రక్షించుట కొరకు ప్రయాస పడలేదా? ఆయనకంటే వీరు శ్రమపడి సేవ చేస్తున్నారా? సేవ చేయువారెవరైనా ఆత్మల రక్షణ కొరకే ప్రయాసపడాలి. అందుకోసం ఎన్ని శ్రమలనైనా ఓర్చాలి, అందులోనే ఆత్మీయానందాన్ని పొందగలగాలి.



డి. సోలోమోన్ రాజు
విశాఖ

# దేవుడు ఇచ్చేది X సాతాను ఇచ్చేది

**దేవుడు మనకు వాక్యమిచ్చారు... సక్రమ ఆస్తులూ ఇస్తారు..**
**ముగింపు పరలోకమే.**
**సాతాను లోక మహిమ ఇస్తాడు.. అక్రమ ఆస్తులు పోగవుతాయి..**
**ముగింపు నరకమే!**

**ఇప్పటికే దీనికెందరో సాక్ష్యులుగా కనబడుతున్నారు. మీకేది కావాలి? మీ ఆలోచనే మిమ్మల్ని గమ్యం చేరుస్తుంది.**

## టిప్స్

✻ స్నానాల గదిలోని సిరామిక్ పలకలను మైనంలో రుద్ది కాసేపయ్యాక నీళ్లతో కడిగితే శుభ్రపడతాయి.

✻ గోడలపై పడ్డ పెన్సిల్, పెన్ను మరకలు పోవాలంటే పాలలో ముంచిన శుభ్రమైన వస్త్రంతో తుడిస్తే సరి.

✻ అట్లు బాగా కరకరలాడుతూ రావాలంటే..ఆ పిండిలో కాస్త పటికబెల్లం పొడి కలిపి చూడండి.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు మత సిద్ధాంతాలు

అన్ని దేశాలలో, అన్ని సమాజాలలో మతపరమైన కొన్ని నియమాలు ఉంటాయి. కొందరు ఆ నియమాలను ఆధారం చేసుకొని మనుష్యుల నడవడికను నియంత్రించాలని ప్రయత్నిస్తారు. తమకు నచ్చనివాడైతే చాలు మత నియమాలను అడ్డుపెట్టుకుని వాడిని నేరస్తుడిగా నిరూపించాలని చూస్తారు. ఫలానా నియమాన్ని పాటించలేదు. గనుకవాడు దేవుడికి వ్యతిరేకి అని ప్రచారం చేస్తారు. కొన్ని నియమాలకు అర్థం పర్థంలేని అపార్థాలను పనిగట్టుకుని కన్పిస్తారు కొందరు.

అలాంటిదే ఒకటి యేసుక్రీస్తు జీవించి ఉండగా జరిగింది. శనివారం ఏ పనులూ చేయకూడదు. అని ఒక యూదా మత సిద్ధాంతం వుంది. ఒక శనివారం రోజు యేసు సమాజ మందిరంలో బోధిస్తున్నాడు.అక్కడ కుడిచేయి పడిపోయిన వాడొకడున్నాడు. పరిసయ్యులు, శాస్త్రులు అనే మత ప్రవిష్టులు కూడా అక్కడున్నారు. వాళ్ళు శనివారం రోజున ఆయన ఆ చేయిపడిపోయిన వానిని నయం చేస్తాడేమోనని ఆయన్ని జాగ్రత్తగా గమనిస్తూ ఉన్నారు. యేసుకు వాళ్ళేమి ఆలోచిస్తున్నారో తెలిసిపోయింది. ఆయన ఆ చేయి పడిపోయిన వానితో లేచి అందరి ముందు నిలుచున్నాడు. ఆ చేయి పడిపోయినవాడు నిలుచున్నాడు. ఆ తదుపరి యేసు సభనుద్దేశించి విశ్రాంతి రోజు ఏమి చెయ్యటంన్యాయమని మిమ్మల్ని అడుగుతున్నాను? ఒకరికి మేలు చేయటమా? లేక కీడు చేయటమా? ప్రాణాన్ని రక్షించటమా? లేక నాశనం చేయటమా? అని అన్నాడు. యేసు వాళ్ళవైపు ఒకసారి చూసి, ఆ చేయిపడిపోయిన వాడితో 'నీ చేయిచాపు' అని అన్నాడు. ఆ చేయి పడిపోయినవాడు యేసు చెప్పినట్లు చేశాడు. అతని చేయి పూర్తిగా నయమైపోయింది. ఇది చూసి ఆ మత ప్రతిష్టులకు చాలా కోసం వచ్చింది. శనివారం పనిచేయకూడదన్న నియమాన్ని తుంగలో తొక్కుతున్నాడు గనుక యేసును చంపాలని ఆలోచించడం మొదలుపెట్టాడు.

యేసు చేసిందిమేలా? కీడా? అని పాఠకులు ఊహించుకోవచ్చు. అలా ఎందరికో ఎన్నో మేళ్లు చేసిన క్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మా దగ్గర క్రొత్త నిబంధన అనే పుస్తకం వుంది. అందులో ఆయనను వెంబడించిన వారు చేసిన వ్యాఖ్యానాలు, అంగీకరించని వారు చేసిన విమర్శలు వున్నాయి. 564 పేజీల ఈ పుస్తకం కావలసినవారు పోస్టుకార్డు మీద వ్రాయండి. ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!


The fear of the Lord is the beginning of wisdom... Prov. 9:10

**St. Luke's School of Nursing** - Estd. 1988
(Recognised by Govt. of A.P., Andhra Pradesh Nurses and Midwives Council & Indian Nursing Council, New Delhi.)
Course offered : General Nursing & Midwifery (Female)
Duration : 3 1/2 years
Medium : English
Eligibility : A pass in Intermediate or equivalent (P.U.C./10+2/ P.D.C.,/ V.H.S.E./H.S.E) with subject aggregate - 45%
Age : 17-35 years (relaxation of 3 years in case of SC & ST applicants) candidate should be medically fit
# Daspalla Hills, Visakhapatnam-3

Years of Nursing Excellence 25 1988 2013 Lukes GOD'S OWN PEOPLE

**St. Luke's College of Nursing** - Estd. 2004
(Recognised by Govt. of A.P., Andhra Pradesh Nurses and Midwives Council & Indian Nursing Council, New Delhi, Affiliated to Dr. NTR University of Health Science, Vijayawada)
Course offered : B.Sc Nursing (Female)
Duration : 4 years
Medium : English
Eligibility : A pass in Intermediate/10+2 (with Physics, Chemistry and Biology as optional subjects)/ Inter Vocational Nursing or Inter MPHW (F) with 45% in (PCBE)
Age : 17-35 years (relaxation of 3 years in case of SC & ST applicants) candidate should be medically fit.
# Daspalla Hills, Visakhapatnam-3






**Smt. Vijaya Luke College of Nursing** - Estd. 2006
(Recognised by Govt. of A.P., Andhra Pradesh Nurses and Midwives Council & Indian Nursing Council, New Delhi, Affiliated to Dr. NTR University of Health Science, Vijayawada)
Courses Offered B. Sc Nursing - 4 Years (Male and Female)
Eligibility : A pass in Intermediate or 10+2 (with Physics Chemistry & Biology ) Inter MPHW(F) with 45% in (PCBE).
Age limit: 17-35 years
(relaxation of 3 years in case of SC & ST applicants)
# 30-12-13, Ranga Street, Dabagardens, Visakhapatnam - 20
30-12-13, Ranga Street, Dabagardens, Visakhapatnam - 20

"Refresh your Mind and Soul"
**Learn Western Music**
@ St. Luke's College of Music & Audio Production
Courses Offered in : Western Vocals, Piano, Guitar Drums, Western Violin, Flute, Sitar, World Percussion, Keyboard programming and Audio production.
Duration : 45 days, 3 & 6 months, 1 year & above. Production Top Class Singers, Musicians, Keyboard Programmers & Recording Engineers from the past 20 yrs. & promoting them to TV & Film Industry.
St. Luke's Studio : Plot 22, Daspalla Hills, Pandhimetta Jn., Visakhaptnam-3
Call us @ 9666153769, 9848391375, 99899333222. Email: ashluke05@gmail.com


**చేసింది చేసినట్లు... చేయంది చేయనట్లు... చెబుతుంది 'క్రైస్తవనాడు'. అందెట్టి పక్షపాతమూ లేదు. తరతమ బేధాలు అసలే లేవు. లోక ఐశ్వర్యాల కోసం కాదు మా ఆరాటం! క్రీస్తు ఐశ్వర్యం కోసమే మా పోరాటం!! పొందిన క్రీస్తు ఐశ్వర్యాన్ని అనేకులకు చేరివేయుటకే మా ఆరాటం!!! తద్వారానే 'క్రైస్తవనాడు'కు ఆశీర్వాదమన్నది బాగుగా ఎరిగినవారం. అందుకు సహకరిస్తున్న మీకూ మా వందనం.**

## ఆరోగ్యసూత్రం నిద్రే



✻ మధ్యాహ్నం నిద్రపోవడం మానివేయాలి. ఈ నిద్ర రాత్రిపూట నిద్రని దెబ్బతీస్తుంది.
✻ ప్రతి రోజు క్రమం తప్పకుండా కొన్ని ఆరోగ్యసూత్రాలను పాటిస్తే సక్రమమైన నిద్ర ఉంటుంది. ముఖ్యంగా ఎక్సర్‌సైజ్ చేయడం, క్రమం తప్పకుండా యోగా చేస్తే శరీరం ఫిట్‌గా ఉండటమే కాకుండా సుఖంగా నిద్రపోవడానికి కూడా సహాయం చేస్తుంది.
✻ ఆడవారు ఇంటి పనులు చేసి ఎక్కువగా అలసిపోతుంటారు. ఇటువంటి వారు బలవర్ధకమైన ఆహారం తీసుకోవాలి. దానివల్ల వారికి మంచి నిద్ర పడుతుంది.

## లోకం పోకడ

ఒకరు బ్రతికున్నప్పుడు కనీసం వారు చేసినవైనా చెప్పుకోరు.. ఇతరులకు చెప్పరు. అదే వారు చనిపోయిన తర్వాత అక్కడున్న వారందరితోనూ చేసినవే కాదు, వారు చేయని వాటిని గూర్చి కూడా చేసినట్లు తెగ చెబుతుంటారు. ఇది లోకం పోకడ! క్రైస్తవులమైన మనం మాత్రం అలా ఉండక, బ్రతికున్న దినాల్లోనే చేసిన మంచి కార్యాలను గూర్చి అనేకులతో చర్చించాలి. చెడు కార్యాలను గూర్చి మరనేకులు చేయకుండేట్లు హెచ్చరించాలి. మన మాట అవునంటే అవును. కాదంటే కాదు అన్నట్లు ఉండాలి. ఇది యేసు మనకు నేర్పిన, చూపిన మాదిరి.

- బ్రదర్ వైకెయార్



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 18-441/5, Laxmi Swathi Residency, 204, Santha Palem, China Gadili, Old dairy farm (Po), Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Prema Samajam Lane, Dabagardens, Visakhapatnam - 20